17వ వసంతంలోకి

సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

బుధవారం 29 నవంబర్ 2023 : పేజీలు 15

### ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్‌ను

# భారీ మెజార్టీతో గెలిపించండి

**కూకట్‌పల్లి రోడ్ షోలో పాల్గొన్న జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్**



కూకట్‌పల్లి మేజర్ న్యూస్, : కూకట్ పల్లి నియోజకవర్గం బిజెపి, జనసేన పార్టీ అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా దూసుకుపోతున్న కూకట్ పల్లి నియోజకవర్గం అభ్యర్థికి మద్దతుగా మంగళవారం రోడ్ షో ర్యాలీ జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. ముందుగా ర్యాలీ బాలానగర్ చౌరస్తా నుండి న్యూ బోయిన్ పల్లి క్రాస్, బోయిన్ పల్లి పోలీస్ స్టేషన్, ఓల్డ్ బోయిన్ పల్లి చెక్ పోస్ట్, హస్మాత్ పేట బస్ స్టాప్,అంబేద్కర్ విగ్రహం వరకు రోడ్ షో కార్యక్రమం కార్యకర్తల నినాదాలతో హోరెత్తించారు. మిగతా 2లో




### భారీ మెజార్టీతో మూడోసారి గెలిచి

# హ్యాట్రిక్ సాధిస్తా

**మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్**



సనత్‌నగర్, మేజర్‌న్యూస్: భారీ మెజార్టీతో మూడోసారి గెలిచి హ్యాట్రిక్ సాధిస్తానని సనత్ నగర్ అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ వెల్లడించారు. మంగళవారం నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. మిగతా 2లో



# భారీ మెజార్టీతో మూడోసారి గెలిచి హ్యాట్రిక్ సాధిస్తా



మొదటి పేజీ తరువాయి :

ర్యాలీని ఆయన పద్మా రావు నగర్‌లోని పార్టీ కార్యాలయం వద్ద నుండి ప్రారంభించారు. ర్యాలీ ముషీరాబాద్, కృష్ణా నగర్ కాలనీ, గాంధీ నగర్ పోలీస్ స్టేషన్, జబ్బార్ కాంప్లెక్స్, సిటీ లైట్ హోటల్, మొండా మార్కెట్, మహంకాళి టెంపుల్, మినిస్టర్ రోడ్, రసూల్ పురా, పాటిగడ్డ, ప్రకాష్ నగర్, బేగంపేట, గ్రీన్ పార్క్ హోటల్, కనకదుర్గమ్మ టెంపుల్, సత్యం థియేటర్, నగర్ కమ్యూనిటీ హాల్, బల్కంపేట టెంపుల్, ఫతే నగర్ ప్లై ఓవర్, సనత్ నగర్ బస్టాప్, జెక్ కాలనీ వరకు ర్యాలీ కొనసాగింది. ర్యాలీలో సుమారు 5 కిలోమీటర్ల మేర బైక్ లు ఉన్నాయి. మంత్రి ఓపెన్ టాప్ ప్రచార రథంపై నిల్చొని ప్రజలకు అభివాదం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధిలో ఎంతో వెనుకబడిన సనత్ నగర్ నియోజకవర్గాన్ని గడిచిన తొమ్మిదిన్నర సంవత్సరాలలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశా మని చెప్పారు. అద్వాన్నంగా ఉన్న రోడ్లను రోడ్లుగా అభివృద్ధి చేశామని తెలిపారు. డ్రైనేజీ వ్యవస్థను మెరుగు పర్చి రోడ్లపై మురుగునీరు ప్రవహించకుండా, మ్యాన్ హోల్స్ లీకేజీలు లేకుండా చేశామని వివరించారు. రిజర్వాయర్ లు నిర్మించి ఈ ప్రాంత ప్రజల త్రాగునీటి సమస్యను పరిష్కరించిట్లు తెలిపారు. 45 కోట్ల రూపాయల వ్యయంతో బేగంపేట నాలా అభివృద్ధి పనులు చేపట్టి వరదముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించామని గుర్తు చేశారు. ఇవే కాకుండా పేద, మధ్య తరగతి ప్రజలకు





మేలు చేయాలనే లక్ష్యంతో మల్టి పర్పస్ ఫంక్షన్ హాల్స్‌ను నిర్మించామని చెప్పారు. తనకంటే ముందు ఉన్న వారు ముఖ్యమంత్రిగా, కేంద్రమంత్రిగా ఉండి కూడా చేయలేని అభివృద్ధి పనులను ముఖ్యమంత్రి కేసీఆర్, మున్సిపల్ శాఖ మంత్రి కెటిఆర్‌ల సహకారంతో 1400 కోట్ల రూపాయల విలువైన వివిధ అభివృద్ధి పనులు చేశామని వివరించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు కూడా అర్హులైన వారందరికీ అందిస్తూ వస్తున్నానని, ఇంకా అర్హులైన వారు ఉంటే వారికి ఎన్నికల అనంతరం ప్రభుత్వం ఏర్పడిన వెంటనే అందే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. అంతేకాకుండా నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ వారి కష్ట సుఖాలలో అండగా నిలుస్తూ వస్తున్నానని తెలిపారు. ఎవరికి ఏ అవసరం వచ్చినా తాను ఉన్నాను అనే భరోసాను నియోజకవర్గ ప్రజలకు కల్పించానని అన్నారు. నియోజకవర్గ పరిధిలోని అన్ని వర్గాల ప్రజలు తన వెంటే ఉన్నారని స్పష్టం చేశారు. తలసాని శ్రీనివాస్ యాదవ్ తో నే తమకు మేలు జరుగుతుందనే పూర్తి విశ్వాసం తో ప్రజలు ఉన్నారని అన్నారు. కాంగ్రెస్, పార్టీలు ఎన్ని కల్లబొల్లి కబుర్లు చెప్పినా ప్రజలు నమ్మే పరిస్థితి లో లేరన్నారు. ర్యాలీ లో సికింద్రాబాద్ పార్లమెంట్ నియో జకవర్గ పార్టీ ఇంచార్జి తలసాని సాయి కిరణ్ యాదవ్, కార్పొరేటర్ లు కొలను లక్ష్మి బాల్ రెడ్డి, కుర్మ హేమలత లక్ష్మీపతి, టి. మహేశ్వరి శ్రీహరి, మాజీ కార్పొరేటర్ లు అత్తిలి అరుణ శ్రీనివాస్ గౌడ్, నామన శేషుకుమారి, ఆకుల రూప హరికృాఎష్ణ, డివిజన్ అధ్యక్షులు గుర్రం పవన్ కుమార్ గౌడ్, వెంకటేషన్ రాజు, అత్తిలి శ్రీనివాస్ గౌడ్, ఆకుల హరికృష్ణ, శ్రీనివాస్ గౌడ్, హన్మంతరావు, తలసాని స్కైలాబ్ యాదవ్, తలసాని ధర్మేందర్ యాదవ్, తలసాని మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ముషీరాబాద్‌లో బలమైన పార్టీ శ్రేణులతో పార్టీల ప్రచారహోరు

ముషీరాబాద్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ముఠాగోపాల్‌కు పెట్టని కోట ముఠాగోపాల్ తనయుడు ముఠాజయసింహ.తెలంగాణ రాష్ట్రం తొలి హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి అల్లుడు వి.శ్రీనినాస్‌రెడ్డి ఎమ్మెల్యేకు బలంగా ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎం.అంజన్‌కుమార్ యాదవ్‌కు తోడునీడగా ఇద్దరు కుమారులు ఎం.అనిల్‌కుమార్, అరవింద్‌లు ఉన్నారు. బీజేపీ అభ్యర్థి పూసరాజుకు కు అన్న పూస శ్రీకృష్ణ శ్రీరామరక్షగా నిలిచారు. బీఆర్ఎస్‌పార్టీ శ్రేణుల్లో ఆరు డివిజన్ల కమిటీతో పాటు ఎం.ప్రభాకర్,చంద్రశేఖర్, ముఠాపద్మనరేశ్, ఎం.రాజ్‌కుమార్, ముఠానరేశ్, పోతుల శ్రీకాంత్, వైశ్రీనివాస్, శివముదిరాజ్,, పులిగిళ్ళశ్రీధరాచారితో పాటు క్రియాశీలకమైననేతలతో బీఆర్ఎస్‌పార్టీ శ్రేణులు బలంగా ఉన్నాయి. కాంగ్రెస్ అభ్యర్థి ఎం. అంజన్‌కుమార్ యాదవ్‌కు మాజీ కార్పొరేటర్లు వాజిద్ హుస్సేన్, కల్పనాయాదవ్‌తో పాటు అన్ని డివిజన్లలో గత నాలుగు దశాబ్దాలుగా పార్టీని వీడకుండా పనిచేస్తున్న సీనియర్ కాంగ్రెస్‌నేతలు ఉన్నారు. అన్ని డివిజన్లలో కమిటీలు ఉన్నాయి. అజయ్‌రెడ్డి, పి.భాస్కర్,పీఆర్వో శ్రీకాంత్, ఎం.స్వరూప, లింగం గుప్త, ఎం.అనసూయ, పగడాల కృష్ణవేణి, బి.భారతి,జేమ్స్‌జాన్,కవిత,గజ్జెల కవిత ,వీ.ఆనంద్ ముదిరాజ్, గంజి వరదరాజులు, గోవర్ధన్‌రెడ్డి,శోభారాణి, వీడీ క్రిష్ణ,చిరుకలి శంకర్ తదితర నేతలు క్రియాశీలకంగా పార్టీ ప్రచారంలో ముందున్నారు. బీజేపీ అభ్యర్థి పూసరాజుకు మెజార్టీ డివిజన్లలో బీజేపీ కార్పొరేటర్లు పావనీ వినయ్‌కుమార్, కే.రవిచారి, రచనశ్రీ తదితరులు బలమైన సైనికుల్లా నిలుస్తున్నారు. గోపాల్, చామర్తి వాణీశ్వరశాస్త్రి, మద్దూరి శివాజీ, బుర్రరాజ్‌కుమార్,ధర్మేంద్ర, నిత్యానంద్, చందు తదితరులు ,నిబద్ధతతో ఉన్న పార్టీ శ్రేణులు బీజేపీకి బలంగా ఉన్నారు. మూడు పార్టీల శ్రేణులు ముషీరాబాద్ ఎన్నికల రణక్షేత్రంలో కాలుదువ్వుతున్నాయి. పోటాపోటీగా నిలిచాయి. మరి గెలుపెవరిదో ఓటర్లే తేల్చాలి.

## కార్వాన్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఉస్మాన్ బిన్ ఆల్ హాజ్రీ గెలుపుకు పాటుపడాలి-కన్నయ్యలాల్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః కార్వాన్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ తరపున మంగళవారం కార్వాన్ డివిజన్‌లోని అంద్రోని కార్వాన్‌లో కాంగ్రెస్ పార్టీ కార్వాన్ ఏమ్మెల్యే అభ్యర్థి ఉస్మాన్ బిన్ అల్ హాజ్రీ గెలిపించుకునేందుకుగాను కార్వాన్ నియోజకవర్గం “ఏ” బ్లాక్ అధ్యక్షులు కురాకుల కృష్ణ,“బి” బ్లాకు అధ్యక్షులు చంటి బాబుల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ కో-ఆర్డినేటర్ కన్నయ్యలాల్ విచ్చేశారు. ఈ సందర్భంగా బ్లాకు అధ్యక్షులు,పార్టీ నేతలుకల్సి కన్నయ్యలాల్‌ను ఘనంగా సత్కరించారు. అనంతరం పార్టీ నేతలనుద్దేశించి కన్నయ్యలాల్ మాట్లాడుతూ కార్వాన్ నియోజకవర్గంనుంచి కాంగ్రెస్ పార్టీ ఏమ్మెల్యే అభ్యర్థిగా ఉస్మాన్ బిన్ ఆల్ హాజ్రీ ఏన్నికల్లో పోటీ చేస్తున్నందున,ఆయన విజయానికి పార్టీ నేతలు,కార్యక ర్తలందరుకల్సి కట్టుగా సమన్వయంతో వ్యవహారించి, ఆయన గెలుపుకు చిత్తశుద్ధిగా పనిచేయాలని ఆయన కోరారు. రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ పార్టీయేన ని,బి. ఆర్.ఎస్.,బి.జె.పి.,పార్టీలు దొందు దొం దేనని ఆయన విమర్శించారు. రాష్ట్ర ప్రజలు ఈ పార్టీలను నమ్మె పరిస్థితిలో లేరని,వచ్చే ఏన్నికల్లో కార్వాన్‌నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికే ఓటువే యించి,ఆయన విజయానికి పాటుప డాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో గ్రేటర్ ఉపాధ్యక్షులు పరమానందం,ప్రధాన కార్యదర్శి ముంగి రఘుపాల్ రెడ్డి,,ఆకుల చంద్రశేఖర్,మహిళా ఏ బ్లాకు అధ్యక్షురాలు వనజా,బి బ్లాకు అధ్యక్షులు శకీలా,కార్వాన్ డివిజన్ అధ్యక్షులు రాంకుమార్,జియాగూడ డివిజన్ అధ్యక్షులు ప్రేమ్‌కిశోర్,జియాగూడ డివిజన్ ఏస్సీ సెల్ అధ్యక్షులు గజ్‌రే కిషన్, హబీబ్ ,కీర్తి రాకేష్ గోవర్ధన్‌రెడ్డి,నర్సింహారెడ్డి,వంశీ,సుజాత తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మారెడ్డీ ప్రేమ్ కుమార్‌ను

# భారీ మెజార్టీతో గెలిపించండి

మొదటి పేజీ తరువాయి :

ఆనంతరం బోయిన్పల్లి అంబేద్కర్ విగ్రహం దగ్గర రోడ్ షో లో మాట్లాడుతూ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ని గెలిపించాలని కోరారు. ప్రేమ కుమార్ విజయం ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో పెను మార్పు సృాఎష్టిస్తుంది అని తెలిపారు. తెలంగాణలో ఉన్న జనసైనికులు అందరికీ అండగా ఉంటానని చెప్పారు. నాకు ఎంతో ఇష్టమైన వ్యక్తి ప్రజా గాయకుడు గద్దర్ అన్న విగ్రహం ఏర్పాటు చేస్తామని చెప్పారు. ప్రతి ఒక్కరూ జనసేన పార్టీకి ఓటు వేసి ప్రేమ కుమార్ ని గెలిపించాలని కోరారు.అలాగే తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు మద్దతుగా ర్యాలీలో పాల్గొన్నందుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిఎసి అధ్యక్షులు నాదెండ్ల మనోహర్, మేడ్చల్ జిల్లా అర్బన్ అధ్యక్షులు పన్నాల హరీష్ రెడ్డి, జనసేన పార్టీ గ్రేటర్ అధ్యక్షులు రాజలింగం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, కళ్యాణం శ్రీనివాసరావు, బాబీ, జనసేన పార్టీ ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి, జనసేన నాయకులు, బిజెపి నాయకులు, వీర మహిళలు, కార్యకర్తలు, నియోజకవర్గం ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో వైన్స్ షాప్ బంద్

### అక్రమ మద్యం తరలింపుపై స్పెషల్ ఫోకస్

### రూల్స్ పాటించని వారిపై కఠిన చర్యలు

### రంగారెడ్డి జిల్లా ఎక్సైజ్ ఏసీపీ చంద్రయ్య



హయత్నగర్, మేజర్న్యూస్: ఈ నెల 30న జరిగే పోలింగ్ నేపథ్యంలో ఈసీ, ఎక్సైజ్కమిషనర్బుద్ధప్రకాశ్జ్యోతి, రంగారెడ్డి జిల్లా డీసీ డేవిడ్ రవికాంత్ ఆదేశాల మేరకు మంగళవారం సాయంత్రం 5 గంటల నుంచి గురువారం సాయంత్రం 5 గంటల వరకు మూసివేస్తున్నామని, రంగారెడ్డి జిల్లా ఎక్సైజ్అసిస్టెంట్ కమిషనర్ ఎ.చంద్రయ్య తెలిపారు. మంగళవారం ఎల్బీనగర్ సర్కిల్, హయత్నగర్ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు వైన్ షావులు, బార్ షావులను సరూర్నగర్ ఎక్సైజ్ ఎస్పీ టి. రవీందర్రావు, హయత్నగర్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్టి.లక్ష్మణ్ గౌడ్ తో కలిసి సీజ్ చేశారు. ప్రతీ షాప్ తిరిగి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎన్ఫోర్స్మెంట్ అసిస్టెంట్ కమిషనర్ ఎ.చంద్రయ్య మాట్లాడుతూ.. ప్రత్యేక బృాఎందాలతో మద్యం, బీర్, కల్లు ప్రజల్లోకి వెళ్లకుండా పక్కాగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఎన్ఫోర్స్మెంట్, ఎక్సైజ్ శాఖ, అదనవు బలగాలు, సీసీ కెమెరాలతో స్పెషల్ఫోకస్పెట్టి ప్రజలకు ఎట్టి పరిస్థితుల్లోనూ మద్యం సరఫరా కాకుండా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. నిరంతరం వెహికల్తనిఖీలు చేపడుతున్నామని, రాపిడ్ యాక్షన్ బృాఎందాలతో తాత్కాలికంగా ఏర్పాటు చేశామన్నారు. ఫిర్యాదులు అందగానే అక్రమ మద్యం తరలింపుపై తక్షణమే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో పోలింగ్ జరువుకునేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఆయన వెంటా ఎన్ఫోర్స్మెంట్, ఎక్సైజ్ శాఖ సిబ్బంది ఉన్నారు.

### ఎంఆర్‌పిఎస్ మద్దతుతో కార్వాన్‌లో బిజెపి జెండాను ఎగురవేస్తా- బిజెపి అభ్యర్థి టి. అమర్‌సింగ్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః కార్వాన్ నియోజకవర్గంలో దళితులు అధికంగా ఉన్నారని,దళితులు ఏదుర్కొంటున్న సమస్య పరిష్కారం కావాలంటే, దళితులందరు తప్పని సరిగ్గా కార్వాన్ ఏమ్మెల్యే అభ్యర్థి టి. అమర్‌సింగ్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా అమర్‌సింగ్ లంగర్‌హౌజ్ డివిజన్‌లో స్థానిక ఏం.ఆర్.పి.ఎస్. నేతలతోకల్సి ఏన్నికల ప్రచారం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ వస్తోందని, బి.ఆర్.ఎస్.,కాంగ్రెస్ పార్టీని ఏమాత్రం నమ్మవద్దని ఆయన కోరారు.

# శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే

# రవికుమార్ యాదవ్ గెలిపించాలి : చికోటి ప్రవీణ్





మియాపూర్,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి బీజేపీ అభ్యర్థి రవికుమార్ యాదవ్ కు చికోటి ప్రవీణ్ మద్దతుగా ప్రచారం నిర్వహించారు.మంగళవారం మియాపూర్ లోని బొమ్మరిల్లు హోటల్ లో హిందూ సామజిక సభ్యులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.శేరిలింగంపల్లిలో రవికుమార్ యాదవ్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ,ఆయనకు అందరు మద్దతు తెలిపాలన్నారు.బీఆరెస్ ఎమ్మెల్యేలు అక్రమాలు చేసి సంపాదించిన డబ్బులను ప్రజలకు పంచు తూ ఓట్లు కొనుగోలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృాఎద్ధి చెందాలన్నా రవికుమార్ యాదవ్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని చికోటి ప్రవీణ్ విజ్ఞప్తి చేశారు.

# చంపాపేట్ బిజెపి రోడ్ షోలో పాల్గొన్న అభ్యర్థి సామ రంగారెడ్డి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్:ఎన్నికల ప్రచారంలో భాగంగా వంగా మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో చంపాపేట్ డివిజన్ వ్యాప్తంగా రోడ్ షో కార్యక్రమం నిర్వహించారు. ర్యాలీలో పాల్గొన్న ఎల్బీనగర్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డి, బిజెపి చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డిలు పాల్గొన్నారు.ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా డివిజన్ వ్యాప్తంగా అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డి కి పూల వర్షం కురిపిస్తూ బ్రహ్మరథం పట్టి హారతులతో సామ రంగారెడ్డి కి బిజెపి చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి కి ఘనస్వాగతం పలికి కాలనీ వాసులు అడుగుడుగునా సామ రంగారెడ్డి గెలువు ఖాయమే అని సందడి చేశారు.ఈ సందర్భంగా వారు ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ అభివృాఎద్ధి కోసం, ప్రజల సేవ కోసం అలుపెరగకుండా అహర్నిశలు శ్రమిస్తామని తెలిపారు.నియోజకవర్గంలోని ప్రజలందరూ కమలం పువ్వు గుర్తుకు ఓటేసి భాజపాను భారీ మెజార్టీతో గెలిపించండనీ కోరారు. ఎల్బీనగర్ అభివృాఎద్ధికి బాటలు వెయ్యాలని వారిని కోరారు.ఈ కార్యక్రమం లో భారీగా బిజెపి పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# దానం గెలుపు కోసం బైక్ నడుపుతూ ఓటర్లను చైతన్య పరిచిన కార్పొరేట్

హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ : ఖైరతాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి దానం నాగేందర్ ను గెలిపించాలంటూ కార్పొరేటర్ గద్దం మహాలక్ష్మి రామన్ గౌడ్ , సీనియర్ నాయకులు జి. రామన్ గౌడ్ లు బైక్ ర్యాలీని నిర్వహించారు. దాదావు వేయి బైకులతో డివిజన్ ను హోరెత్తిస్తూ, ప్లకార్డులను చేత పట్టి స్వయంగా బైకు నడువుతూ ర్యాలీని నిర్వహించారు .బీఆర్ఎస్ పార్టీని మూడోసారి అధికారంలోకి తీసుకురావాలంటూ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం లిబర్టీ సర్కిల్ నుండి ప్రారంభమైన బైక్ ర్యాలీ హిమాయత్ నగర్ వై జంక్షన్ .నారాయణగూడ ఫ్లైఓవర్ ,వైఎంసిహెచ్ చౌరస్తా, కాచిగూడ చౌరస్తా ,తారకరామా థియేటర్ ,కింగ్ కోటి ,ఓల్డ్ ఎమ్మెల్యే కోటర్స్ ,బషీర్బాగ్ ఫ్లైఓవర్ మీదుగా ఖైరతాబాద్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్లను కలియతిరిగారు. ఈ సందర్భంగా దారిలో కనపడిన ఓటర్లందరికి చేతులెత్తి దానం నాగేందర్ ను ఖైరతాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా మరోమారు గెలిపించాలని అభ్యర్థించారు .ఈ ర్యాలీలో పలుచోట్ల బీఆర్ఎస్ కార్యకర్తలు పూలు చల్లి ,హారతులు ఇచ్చి ,నుదుటపై తిలకం దిద్దుతూ తమ అభిమానాన్ని చాటుకున్నారు . బీఆర్ఎస్ మూడోసారి అధికారంలోకి వస్తే పేదలకు సంక్షేమ పథకాలతో అగ్రతాంబూలం వేస్తుందని వెల్లడించారు .ఇప్పటికే ప్రవేశపెట్టిన పథకాలతో బస్తీలలో ప్రజలు ఆనందంగా ఉన్నారని రాబోయే రోజుల్లో మరిన్ని పథకాలను ప్రవేశపెట్టి ప్రజలను గుండెలో పెట్టుకొని చూసుకుంటారని తెలిపారు. నవంబరు 30వ తేదీన జరిగే పోలింగ్లో ఓటర్లు అధిక సంఖ్యలో పాల్గొని కారు గుర్తుపై ఓటు వేసి దానం నాగేందర్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పిలువునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ,కార్యకర్తలు ,అభిమానులు, శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాజన్న ఆర్ట్స్ వారిచే శ్రీ కృష్ణ రాయబారం పౌరాణిక నాటక ప్రదర్శన



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃతెలంగాణ బాషా సాంస్కృతిక సేవా సంస్థ వారి సహాయ సహకారంతో కార్తీక మాస వన బోజన ఉత్సవాన్ని పురస్కరించుకొని రాజన్న ఆర్ట్స్ వారిచే నాగోల్లోని అంజిరెడ్డి గార్డెన్స్లో సాంస్కృతి కార్యక్రమాల్లో భాగంగా ఈనెల 19వ తేదీన శ్రీ కృష్ణ రాయభారం గొప్ప పౌరాణిక పద్య నాటకం ప్రదర్శించారు. సుమారుగా 15 వందల మంది కళాకారులు భక్తులు ఈ కార్యక్రమాన్ని తిలకించి హర్షం వ్యక్తం చేశారు. ఈ నాటక ప్రదర్శనలో శ్రీ కృష్ణుడుగా డాక్టర్ చింతలపాటి శూలపాణి, అశ్వర్థామగా చాగంటి సాయి లక్ష్మి, ద్రోణుడుగా రుక్మిణి, ధృతరాష్ట్రుడుగా నర్సింగరావు, వికరుడుగా కృష్ణ, కర్ణుడుగా వెంకటేష్, సమరయోధుడుగా సాంబశివారెడ్డిలు అత్యధ్భుతంగానటించి ప్రేక్షకుల మన్ననలు పొందారు. పద్య నాటక వైభవాన్ని రాబోయే తరాలకి అందించాలనే సంకల్పంతో రాజన్న ఆర్ట్స్ వారు చేస్తున్న కృషిని తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సంఘం వారిని ఈ సందర్భంగా అభినందించారు. కళాకారులను ఘనంగా సత్కరించారు. కీ బోర్డ్ ప్లేయర్గా నామా చంద్రబాబునాయుడు, హార్మోనిష్టుగా మంగపతిలు మంచి సంగీతం సహకారం అందించారని నిర్వాహకులు తెలిపారు.

## ప్రలోభాలకు లొంగకండి - నిర్భయంగా ఓటు వేయండి

### బడుగుల ప్రతినిధిని - సామాజిక సేవకుడిని

### ఆశీర్వదించి కుట్టు మిషన్ గుర్తుపై ఓటేసి గెలిపించండి

### ఎల్బీనగర్ స్వతంత్ర అభ్యర్థి డా. వీర భోగ వసంత రాయలు



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃఎల్బీనగర్ నియోజకవర్గం ప్రజల భవిష్యత్తు కోసం జరుగుతున్న ఈ ఎన్నికల్లో ప్రజలు ప్రలోభాలకు లొంగకుండా నిర్భయంగా తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఎల్బీనగర్ నియోజకవర్గం స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ వీర బోగ వసంత రాయలు తెలిపారు. మంచి సమాజ నిర్మాణం కోసం, బడుగుల సంక్షుమం కోరుతు సామాజిక వేత్తగా గత కొన్ని సంవత్సరాలుగా తాను చేస్తున్న సేవలను గుర్తించి తనను ఆశీర్వదించాలని కుట్టు మిషన్ గుర్తుపై ఓటు వేసి బడుగుల ప్రతినిధిని గెలిపించాలని ఆయన కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం డా. వీర బోగ సవంత రాయలు ఎల్బీనగర్లో ప్రచారం నిర్వహించారు. మొదట ఎల్బీనగర్ చౌరస్తాలో డా. బిఆర్ అంబేద్కర్, బాబూ జగ్జీవన్రామ్, మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళ్లు అర్పించిన డా, వసంత రాయలు మాట్లాడుతూ నవ సమాజ స్థాపన కోసం మంచి నాయకులను చట్ట సభల్లోకి పంపాలని, అభివృద్ధి పేరిట కమీషన్లు దండుకొని, కబ్జాలకు పాల్పడి కోట్ల రూపాయలు వెనకేసుకునే నాయకులను కాకుండా ప్రజా సంక్షేమం కోసం ప్రజల మధ్య తిరగే బడుగుల ప్రతినిధులను చట్ట సభలకు పంపాలని ఆయన కోరారు. సామాజిక సేవకుడిగా తను ప్రజల సంక్షేమం కోసం పని చేస్తానని తనను గుర్తించి తన కుట్టు మిషన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఈ సందర్భంగా డా. వీర బోగ వసంత రాయలు ఎల్బీనగర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# బిఆర్ఎస్కు కృతజ్ఞతలు తెలిపిన సేవాలాల్ సేన



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : గిరిజనుల ఆరాధ్య దైవం సేవాలాల్ జయంతి ఫిబ్రవరి 15ను అధికారిక సెలవు దినంగా ప్రకటిస్తామని ఆందోల్ ప్రజా ఆశీర్వాద సభలో హామీ ఇచ్చిన బిఆర్ఎస్ ప్రభుత్వానికి సేవాలాల్ సేన రాష్ట్ర కమిటీ నేతలు కృాఎతజ్ఞతలు తెలిపారు. మంగళవారం బషీర్బాగ్ లోని దేశోద్ధారక భవనంలో సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు అంగోతు రాంబాబు నాయక్ ,ఇతర నేతలతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గిరిజనుల సమస్యలపై తెలంగాణలోని అన్ని పార్టీలకు తాము వినతి పత్రాలు అందజేశామని తెలిపారు. తమ ప్రధాన డిమాండ్ అయిన సేవాలాల్ జయంతిని రాష్ట్ర పండుగగా గుర్తించి ఆరోజు సెలవు దినాన్ని ప్రకటించాలని విజ్ఞప్తి చేశామన్నారు .కానీ ఏ పార్టీ తమ అభ్యర్థనను పరిగణలోకి తీసుకోలేదని చెప్పారు . ఒక్క బిఆర్ఎస్ పార్టీ అధినాయకత్వం మాత్రం స్పందించి తమతో మంత్రి కేటీఆర్ మాట్లాడారని తెలిపారు .ఇందులో భాగంగా సోమవారం ఆందోల్ నియోజకవర్గం లో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో సేవాలాల్ జయంతి అయినా ఫిబ్రవరి 15న సెలవు దినంగా తాము అధికారంలోకి వస్తే ప్రకటిస్తామని వెల్లడించారని అన్నారు. మా సమస్యల పట్ల స్పందించిన ముఖ్యమంత్రి కేసీఆర్ ,మంత్రి కేటీఆర్ లకు మా గిరిజన జాతి తరవున కృాఎతజ్ఞతలు తెలువుతున్నామని పేర్కొన్నారు. నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో గిరిజన జాతి ప్రజలు తమ నిర్ణయం పట్ల సానుకూల అభిమానాన్ని చూవుతారని ఈ సందర్భంగా ప్రకటించారు .ఈ సమావేశంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రఘురాం రాథోడ్ ,ఉపాధ్యక్షులు వి. రేఖ నాయక్ ,బి .పరుశురాం నాయక్ ,మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు మోహన్ నాయక్, గ్రేటర్ హైదరాబాద్ వర్కింగ్ అధ్యక్షులు శివా నాయక్, అధ్యక్షులు కళ్యాణ్ నాయక్ ,నాగర్ కర్నూలు జిల్లా కార్యదర్శి లఘుపతి నాయక్ ,మహబూబ్నగర్ జిల్లా యువసేన అధ్యక్షులు రవితేజ నాయక్ ,బంజారా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు రమేష్ నాయక్ ,పటేల్ జి తదితరులు పాల్గొన్నారు

# ఉప్పల్ నియోజకవర్గంలో భారీ బైక్ ర్యాలీని నిర్వహించిన అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్ ప్రజలకు సేవ చేస్తూ నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తానని హామీ, కేసీఆర్ ప్రభుత్వంపై పూర్తి విశ్వాసంతో ప్రజలు ఆశీర్వదిస్తారని ధీమా**

కాప్రా, మేజర్‌న్యూస్ : ఉప్పల్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి పొద్దున లేచింది మొదలు ఇల్లిల్లూ తిరుగుతూ స్థానికులతో మమేకమవుతూ ప్రచారం నిర్వహిస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృఎద్ధి, చేయబోయే పనులను వివరించి ఓట్లను అభ్యర్థిస్తున్నారు. ఎన్నికల ఇంఛార్జి, ఛైర్మన్ రావుల శ్రీధర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ప్రచారంలో భాగంగా 6 వేల బైక్ లతో భారీ ర్యాలీని నిర్వహించారు. ఓపెన్ టాప్ వాహనంలో ప్రజలకు అభివాదం చేస్తూ ర్యాలీలో ముందుకు సాగారు. ప్రచారానికి చివరిరోజు కావడంతో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఏఎస్ రావు నగర్ నుంచి మొదలైన ర్యాలీ ఈసిఐఎల్, కాప్రా, మీర్పేట్ హెచ్ బీ కాలనీ, మల్లాపూర్, నాచారం, హబ్సిగూడ, ఉప్పల్ వరకు సాగింది. ఈ భారీ బైక్ ర్యాలీ కార్యకర్తల్లో జోష్ నింపింది. ఉప్పల్ నియోజకవర్గం రహదారులన్నీ బీఆర్ఎస్ జెండాలతో గులాబీమయం అయ్యాయి, జై తెలంగాణ జై కేసీఆర్ కారు గుర్తుకు మన ఓటు నినాదాలతో హోరెత్తించారు. బీఆర్ఎస్ పార్టీ పాటలతో డిజె సౌండ్ లో పార్టీ శ్రేణులు అంతా కూడా డాన్సులతో సందడి చేశారు. అనంతరం లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఒక్క అవకాశం ఇవ్వండి ఉప్పల్ ప్రజలకు సేవ చేస్తా అని, పిలుపు మేర దూరంలో ఉంటూ ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటూ నియోజకవర్గ అభివృఎద్ధికి కృఎషి చేస్తూ ఉప్పల్ ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉంటానని, ఈనెల 30వ తారీకు జరిగే ఎన్నికలలో ఈవీఎం మిషన్లో మూడో నెంబర్ లో ఉన్న కారు గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపించాలని కోరారు. గెలిచిన తర్వాత మీ అందరినీ కంటికి రెప్పల కాపాడుకుంటూ, కడుపులో పెట్టుకుని చూసుకుంటానని నియోజకవర్గంలోని ప్రతి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. పార్టీ శ్రేణులను ఉద్దేశించి లక్ష్మారెడ్డి మాట్లాడారు. టికెట్ అనౌన్స్మెంట్ అయినా రోజు నుండి 40 రోజులుగా పార్టీ శ్రేణులు విశ్రాంతి లేకుండా ప్రజల్లో తిరుగుతూ బీఆర్ఎస్ మేనిఫెస్టో ప్రజల్లోకి తీసుకెళ్తూ ప్రేమ పూర్వకంగా ప్రతి



ఓటరును కలుస్తూ కష్టపడుతున్న వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. మరో మూడు రోజులు అదే స్ఫూర్తితో పోలింగ్ రోజు చివరి ఓటు కూడా పడేంతవరకు పార్టీ శ్రేణులంతా కూడా బీఆర్ఎస్ సైనికులై గులాబీ దళం గుబాళింపు ఉప్పల్ నియోజకవర్గం అంతా వ్యాపించే విధంగా ప్రతి ఒక్కరు పని చేయాలని కోరారు. పోలీసుల సూచనలు పాటిస్తూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పూర్తి సమన్వయంతో బైక్ ర్యాలీని నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీలో ఎంబిసి మాజీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, కార్పొరేటర్లు జేరిపోతుల ప్రభుదాస్, బొంతు శ్రీదేవి యాదవ్, శాంతి సాయి జెన్ శేఖర్, పన్నాల దేవేందర్ రెడ్డి మాజీ కార్పొరేటర్లు గుండారపు శ్రీనివాస్ రెడ్డి, పజ్జూరి పావని మణిపాల్ రెడ్డి, గొల్లూరి అంజయ్య డివిజన్ అధ్యక్షులు, సెక్రటరీలు, పెద్ద ఎత్తున బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, అభిమానులు పాల్గొన్నారు.

# కూకట్‌పల్లి ఎమ్మెల్యే అని చెప్పుకోడానికి గర్వంగా ఉంది

**కూకట్‌పల్లి ప్రజలు ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అని చెప్పుకోవడానికి గర్వపడతానని.. తనను ఇంతలా ఆదరించిన కూకట్ పల్లి ప్రజల రుణాన్ని ఏమి ఇచ్చిన తీర్చుకోలేనని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృఎష్ణారావు అన్నారు. ఎన్నికల ప్రచారం చివరి ఘట్టానికి చేరుకున్న సందర్భంగా కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృఎష్ణారావు క్యాంప్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ తనకు చట్టసభల్లో అడుగుపెట్టే అవకాశం ఇచ్చింది కూకట్ పల్లి ప్రజలేనని.. మీరు గెలిపించకపోతే నాకంటూ ఓ గుర్తింపు ఉండేది కాదని అన్నారు. ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలని, ఓటు అనేది మన భవిష్యత్తు నిర్ణయించేదిగా ఉంటుందని అందుకనే ఎవరు కూడా అలసత్వం వహించకుండా ఓటు హక్కు వినియోగించుకుని అభివృఎద్ధిలో పాలుపంచుకోవాలని కోరారు. గత 10 ఏళ్లు గా కూకట్ పల్లి నియోజకవర్గం ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దామని తెలిపారు. ఇంకా భవిష్యత్తులో మరిన్ని మంచి పనులు చేయడానికి తమ అమూల్యమైన ఓటును కారు గుర్తుపై వేసి అఖండ మెజారిటీతో గెలిపిస్తారని ప్రార్థించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అభివృఎద్ధి సంక్షేమమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నారాన్నారు. ముఖ్యంగా కూకట్ పల్లి నియోజకవర్గాన్ని మంచినీటి సమస్య వెంటాడుతూ ఉండేదని దీనికనుగుణంగా నేడు భూగర్భ పైప్లైన్ నీటి వ్యవస్థతోపాటు లక్షల గాలన్ల నీటి రిజర్వాయర్లు నిర్మించామని అన్నారు. అలాగే ఎంతో మందికి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ద్వారా లబ్ది చేకూర్చామని తెలియజేశారు. నేడు పరిశ్రమలు 24 గంటలు విద్యుత్ తో కళకళలాడుతూ అటు వ్యవసాయం ఇటు కంపెనీలు అన్నీ కూడా సంతృఎప్తిగా ఉన్నాయని అన్నారు. దీనిని కొనసాగించాలంటే మళ్ళీ ముఖ్యమంత్రిని కేసీఆర్ నీ చేసుకుందామని పిలువునిచ్చారు.

# కూకట్‌పల్లి అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

**- ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడిన స్థానిక ఎమ్మెల్యే - కూకట్ పల్లి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండి రమేష్**

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గంలో కబ్జాలు తప్ప అభివృఎద్ధి కానరావడం లేదని .. ప్రజా వ్యతిరేక విధానాల పాల్పడుతున్న ఎమ్మెల్యేకు ఎన్నికల్లో పరాభవం తప్పదని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండి రమేష్ పేర్కొన్నారు. కూకట్ పల్లిలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కూకట్ పల్లి నియోజకవర్గంలో 90% అభివృఎద్ధి చేశాను అంటూ బిఆర్ఎస్ పార్టీ కూకట్ పల్లి అభ్యర్థి మాధవరం కృఎష్ణారావు మాటలు హాస్య స్పదంగా ఉందని ఘాటుగా విమర్శించారు. నిజంగా నీవు 90% అభివృఎద్ధి చేసినట్లు ఉంటే ఎక్కడ చేశావు ఆకాశంలో చేశావా గాలిలో చేశావా.. భూమి పైన ఎక్కడ కనిపించడం లేదనీ ఆరోపించారు. మీరు చేసిన భూ కబ్జాలు నాలాల కబ్జాలు, చెరువుల కబ్జాలు ఈ తొమ్మిదేళ్ల మీ పాలనలో ఏం జరిగిందో ప్రజలు పూర్తిగా గమనించారనీ అన్నారు. అంతెందుకు బిఆర్ఎస్ పార్టీలోనే మీ మీద ఎందుకు వ్యతిరేకత ఉందో తెలుపాలని సూటిగా ప్రశ్నించారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ ఎంతో అభివృఎద్ధి చెందిందని చెప్పుకుంటున్నారనీ , అభివృఎద్ధి చెందినప్పుడు పథకాల హామీలు ఇవ్వవలసిన అవసరం లేదు కదా ఆ హామీలు ఎందుకు ఇస్తున్నారనీ ప్రశ్నించారు. ఇంకా అభివృఎద్ధి చేస్తామని ఎందుకు ప్రకటిస్తున్నారనీ దీనికి సమాధానం చెప్పగలరా అన్ని సూటిగా ప్రశ్నించారు. కూకట్ పల్లి నియోజకవర్గంలోని ముళ్లకత్వ, కాముని, మైసమ్మ, సున్నం చెరువు, బోయిన చెరువు, కాజాకుంట, నల్లచెరువులు ఆక్రమణలకు గురయ్యాని అన్నారు. మీ హయములోనే నాలాలను కనుమరుగు చేసి వర్షాలు పడినప్పుడు కాలనీలు మునగడానికి రోడ్లపై నీళ్లు ప్రవహించడానికి ప్రకృఎతికి సవాల్ విసిరేలా చేసింది మీరు కాదా అన్నారు. చెరువులోని ఎఫ్టిఎల్ బఫర్ జోన్ పరిధిలోని స్థలాలను ఆక్రమించి భారీ నిర్మాణాలు నిర్మించేలా ప్రోత్సహించి నిర్మాణదారుల నుంచి కోట్ల రూపాయలు వసూలు చేశారనీ ఆరోపించారు. అంతేకాకుండా బిఆర్ఎస్ నాయకులు



చెరువులలో గదులు నిర్మించి ఏదేచ్ఛగా అమ్ముకుంటున్న విషయం వాస్తవం కాదన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా అక్రమ నిర్మాణం ప్రోత్సహించి చిన్న బడ నిర్మాణదారుల నుంచి బిఆర్ఎస్ పార్టీ కొంతమంది నాయకులు భారీగా వసూళ్లకు పాల్పడ్డారనీ ఆరోపించారు. 100 గజాలలో ఇల్లు కట్టుకునే వారి వద్ద 15 నుండి 20 లక్షల వరకు వసూలు చేశారంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు అన్నారు. ఇవ్వకపోతే కట్టిన వాటిని కూల్చేపిస్తామని ప్రజలను బెదిరింపులకు గురిచేసింది మీ నాయకులు అవునా కాదా చెప్పగలరా అన్నారు. బాలానగర్ లోని ఐడిపిఎల్ స్థలాన్ని కబ్జా చేసిన వారికి బిఆర్ఎస్ అండగా నిలబడింది మీకు తెలుసా లేదా అని అన్నారు. బోయిన చెరువు అక్రమాలకు గురికావడంలో బిఆర్ఎస్ నేతల పాత్ర కీలకంగా ఉన్న విషయం మీకు తెలవదా అందులో మీ పాత్ర లేదంటారా నీ బండి రమేష్ ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ కోఆర్డినేటర్ సత్యం శ్రీరంగం, రాష్ట్ర అధికార ప్రతినిధి నేతి శ్యామ్ సుందర్, గాలి బాలాజీ, సీపీఐ నాయకులు కృఎష్ణ, కౌన్సిలర్ సంజీవ గౌడ్, కె రమేష్, లక్ష్మయ్య , రామ కృఎష్ణ, పుష్పా రెడ్డి, తూము వేణు, అహ్మద్, దినేష్, మల్ల సావిత్రి, వెంకటేశ్వరరావు , నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విజయ రెడ్డి ఆఖరి ప్రచారానికి విశేష స్పందన



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : ఖైరతాబాద్ నియోజకవర్గంలో ఆఖరి రోజు ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయ రెడ్డి ఇంటింటికి తిరుగుతూ తనకు ఓట్లేసి గెలిపిస్తే ఇప్పుడు కార్పొరేటర్ గా ఉండి చేసిన మంచి పనులు ఎమ్మెల్యేగా చేసి చూపిస్తా అని గతంలో ఎమ్మెల్యేగా నిలబడి గెలిచిన ఇద్దరు ఎమ్మెల్యేలు ఖైరతాబాద్ ను ఎలాంటి అభివృఎద్ధి చేయకుండా గాలికి వదిలేసారని ఇప్పుడున్న టిఆర్ఎస్ ప్రభుత్వం కమిషన్ ప్రభుత్వంగా మారిందని ప్రతి పనిలో కూడా అవినీతి జరుగుతోందని ఇలాంటి పార్టీకి బుద్ధి చెప్పాల్సిన అవసరం వచ్చిందని అలాగే బిజెపి పార్టీ కూడా ఉన్న వారికే మేలు చేసే విధంగా నిర్ణయాలు తీసుకుంటున్నారని అలాంటి ప్రభుత్వానికి కూడా బుద్ధి చెప్పి కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే రానున్న రోజుల్లో తెలంగాణ బంగారు తెలంగాణ అయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయని ఇప్పుడు మేనిఫెస్టోలో పెట్టిన ఆరు పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే అమలు చేసే విధంగా ప్రణాళిక సిద్ధం చేసుకుందామని ఎప్పుడైతే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తదో అప్పుడు ప్రజలకు మంచి రోజులు వచ్చినట్టే అని కాబట్టి అందరు కూడా ఆలోచించి టిఆర్ఎస్ కి బిజెపికి బుద్ధి చెప్పి కాంగ్రెస్ని గెలిపించాలని ప్రజలందరినీ కోరారు నేటితో ప్రచారం ముగియనున్న సందర్భంగా విజయ రెడ్డి ప్రతి ఓటర్ని కలిసి విజ్ఞప్తి చేశారు ప్రతి ఓటర్ కూడా విజయ రెడ్డిని గెలిపిస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమానికి ఖైరతాబాద్ నియోజకవర్గంలోని మాజీ కార్పొరేటర్లు పలు డివిజన్ల అధ్యక్షులు యూత్ కాంగ్రెస్ నాయకులు మహిళా కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు బస్తీ వాసులు మహిళలు పాల్గొని విజయ రెడ్డి విజయానికి అడుగులు వేశారు

# 'కాంగ్రెస్‌ను గెలిపించండి'-అంజన్‌కుమార్ యాదవ్



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : ముషీరాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి ఎం.అంజన్ కుమార్ యాదవ్ ఎన్నికల ప్రచారం చివరి రోజు చిక్కడ పల్లి, ఆర్టీసీ క్రాస్ రోడ్స్, ముషీరాబాద్ చౌరస్తా,మా రియట్ ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం చేసారు. మహాలక్ష్మి, రైతుభరోసా గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు,యువ వికాసం, చేయూత పథకాలు కాంగ్రెస్ హామీ ఇస్తుందని అంజన్‌కుమార్ యాదవ్ తెలిపారు. భారీ ర్యాలీలో వందలాదిమందిగా ప్రజలు ,కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

# ఆలోచించి ఓటేద్దాం తెలంగాణను కాపాడుకుందాం

## ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, కూకట్ పల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృఎష్ణారావు బోయిన్పల్లిలోని కార్పొరేటర్ ముద్ద నరసింహ యాదవ్ తో కలిసి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.. ఈ సందర్భంగా యువత భారీ ఎత్తున హాజరై బైక్ ర్యాలీ నిర్వహిస్తూ గల్లి గల్లి కి బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృఎద్ధి కార్యక్రమాలను ప్రజలకు చూపుతూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృఎష్ణారావు మాట్లాడుతూ కేవలం ఒక్కరోజు మాత్రమే గడువున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకుని ఈ పదేళ్ల కాలంలో జరిగిన అభివృఎద్ధిని గమనించి తిరిగి మళ్లీ ముఖ్యమంత్రి కేసీఆర్ కే పట్టం కట్టాలని పిలువునిచ్చారు. నేడు శాంతి భద్రతలతో మతసామరస్యాన్ని కాపాడుతూ హిందూ, ముస్లిం అనే భేదం లేకుండా అందరం అన్నదమ్ముల వలె ఇక్కడ నివసిస్తున్నామని అన్నారు. తిరిగి మళ్ళీ ఇదే ప్రశాంతమైన జీవనం కొనసాగాలంటే కారు గుర్తుపై ఓటు వేయాలని తనను అఖండ మెజారిటీతో గెలిపిస్తే మరిన్ని నిధులు తీసుకువచ్చి నియోజకవర్గాన్ని ఇంకా అభివృఎద్ధి బాటలో ముందుకు తీసుకెళదామని కోరారు...

# సామాజిక న్యాయం కోసం బిజేపిని గెలిపించండి : ఎన్వీఎస్ఎస్



ఉప్పల్ మేజర్ న్యూస్ : దేశంలో సామాజిక న్యాయం పరిపూర్ణంగా సమాజానికి అందాలంటే అది ఒక్క బిజేపి ద్వారానే సాధ్యమౌతుందని ఉప్పల్ బిజేపి అభ్యర్థి ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ అన్నారు. ప్రచారం తది దశకు చేరుకున్న తరుణంలో మంగళ వారం రామంతాపూర్ పోచమ్మ అమ్మవారి ఆలయం నుండి హబ్సిగూడ వీధి నెంబర్ 8 గిరిజన బస్తీ వరకు వేల మందితో ప్రభాకర్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీలో యువ నాయకుడు తూళ్ల వీరేందర్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణలో అణగారిన వర్గాలకు రాజకీయంగా, సామాజికంగా, ఆర్థిక పరిపుష్టి రావాలంటే బిజేపినే గెలిపించాలని కోరారు. బిజేపి తెలంగాణ లో ఒక బిసిని ముఖ్యమంత్రిని చేయాలన్న గొప్ప సంకల్పంతో ముందుకొచ్చింది. తెలంగాణలో సామాజిక న్యాయం జరగాల్సిన అవసరం వుంది. తెలంగాణ అంటేనే పోరాటాల చరిత్ర. నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నుంచి నేటి తెలంగాణ ఉద్యమం వరకు పోరాటం చేసింది బడుగు బలహీన వర్గాలే అని అన్నారు. పోరాటం పేదలదైతే, పెత్తనం పెద్దలౌతోంది. అందుకే తెలంగాణ లో బిసిల రాజ్యాధికారం రావాలి. కావాలి. అప్పుడే అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి సాధ్యమౌతుంది. లేకుంటే తెలంగాణ లో ఒక కుటుంబమో, ఒక సామాజిక వర్గం అధికారాన్ని తన గుప్పిట్లో పెట్టుకుంటుందని ప్రభాకర్ అన్నారు. తెలంగాణ లో అట్టడుగు వర్గాలందరికీ రాజకీయ భాగస్వామ్యం తీసుకొచ్చి, అభివృద్ధి లో సమన్యాయం జరగాలన్నదే బిజేపి లక్ష్యమని ప్రభాకర్ అన్నారు. తెలంగాణ లో బిజేపి అధికారంలోకి రావాలి. ఉప్పల్ లో బిజేపి జెండా ఎగరాలి. తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రభాకర్ కోరారు. ఈ ర్యాలీలో హబ్సిగూడ కార్పొరేటర్ చేతన హరీష్, రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు బిజేపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# కూకట్‌పల్లిలో శెట్టిబలిజలు జనసేనకు మద్దతు

- సమావేశం ఏర్పాటు చేసి మద్దతు తెలిపిన శెట్టిబలిజ సంఘం
- జనసేన అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్‌ను గెలిపిస్తాం
- సమావేశానికి హాజరైన బిజెపి మైనార్టీ మోర్చా నాయకులు షేక్ షాజహాన్

కూకట్ పల్లి, మేజర్ న్యూస్: శెట్టిబలిజలు రాబోయే ఎన్నికల్లో జనసేన ను గెలిపించాలని నిర్ణయం తీసుకున్నారు. జనసేన అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ కు పూర్తి మద్దతు ప్రకటించారు. రాష్ట్ర జనసేనపార్టీ ఆదేశాలమేరకు రాష్ట్ర జనసేన పార్టీ పి ఎ సి సభ్యులు, ముమ్మిడివరం నియోజకవర్గ ఇంచార్జ్ పితాని బాలకృష్ణ హాజరయ్యారు. కూకట్ పల్లి నియోజకవర్గంలో జనసేన బీజేపీ పార్టీల ఉమ్మడి అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ కు పూర్తి మద్దతుగా ఎలక్షన్ కాంపెయినింగ్ కు వెళ్లి రంగారెడ్డి నగర్ శెట్టిబలిజ సమైక్య సంఘం కులపెద్దలను, శెట్టిబలిజ సోదరులను కలిసి జనసేనపార్టీ కి మద్దతు తెలుపవలసిందిగా కోరారు. ఈ సమావేశానికి హాజరైన బిజెపి మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకులు షేక్ షాజహాన్ మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఇవ్వడంలో ఆనాటి అధికారపక్షం వంతు ఎంతయిందో దానికి పూర్తి మద్దతు ప్రకటించిన ఘనత సార్ భారతీయ జనతా పార్టీలని అన్నారు. కార్యక్రమంలో



జనసేన నాయకులు కొల్లా శంకర్, మండలి దయాకర్, బిజెపి నాయకులు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ జెండా రాష్ట్రానికి అండ : డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : గులాబీ జెండా నిరుపేదలకు అండ అని, పేదల జీవితాల్లో బీఆర్ఎస్ పార్టీ వెలుగులు నింపిందని, సీఎం కేసీఆర్ అమలుచేస్తున్న పథకాలు దేశానికే ఆదర్శంగా ఉన్నాయని డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ పేర్కొన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే కేపీ.వివేకానందకు మద్దతుగా మంగళవారం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, సీనియర్ నాయకులు జగన్ యాదవ్, బాల వెంగయ్య చౌదరి, నాయకులు తల్లారి వీరేష్ ఈ నెల 30వ నవంబర్ పోలింగ్ తేదీ రోజు 3వ వరుస సంఖ్య లోని కారు గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించగలరని నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ ప్రజలను కోరారు.

## చర్లపల్లి జైలులో కేసిఆర్‌కు డబల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టి వారి కుటుంబాలను అందులో పెడతా : రేవంత్ రెడ్డి

కాప్రా, మేజర్‌న్యూస్ : ఉప్పల్ని ని యోజకవర్గం ఈసీఐఎల్ చౌరస్తాలో ఉప్పల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మందముల పరమేశ్వర్ రెడ్డికీ మద్దతుగా మల్కాజ్గిరి ఎంపీ రేవంత్ రెడ్డి రోడ్డు షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చర్లపల్లి జైలులో కేసిఆర్ కు డబల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టి వారి కుటుంబాలను అందులో పెడతానని సవాల్ విసిరారు. ఉప్పల్ నియోజవర్గం అభివృద్ధి చెందిందంటే అది కాంగ్రెస్ ప్రభుత్వం వలనే ఉప్పల్ నియోజకవర్గంలో ఈసారి ఎట్టి పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసి మీ కష్టాలు ను పరమేశ్వర్ రెడ్డి తీరుస్తాడుఈ నియోజకవర్గంలోని డబల్ బెడ్ రూమ్ రానివారికి, నిరుద్యోగులకు కాంగ్రెస్ పార్టీ భరోసాగా ఉంటుంది మీరు నన్ను ఆశీర్వదించి పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజిగిరి పార్లమెంట్ ఎంపీగా నన్ను గెలిపించారు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే రాబోవు 30 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ మీకు భరోసాగా ఉంటుంది ఈరోజు దేశంలో శ్రీమంతుల కుటుంబంగా కెసిఆర్ కుటుంబం ఉంది. కెసిఆర్ లక్షల కోట్ల ప్రజాధనాన్ని, పదివేల ఎకరాల భూములను కెసిఆర్ దోచుకున్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన వెంటనే కెసిఆర్ కుటుంబాన్ని చర్లపల్లి జైలుకు పంపుతాను తెలంగాణ అమరవీరుల త్యాగాలను చూసి సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చారు కానీ ఇచ్చిన తెలంగాణలో కెసిఆర్ అవినీతి పాలనను కొనసాగిస్తున్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, 400



రూపాయలకు గ్యాస్ సిలిండర్ ఇవ్వనునముకెసిఆర్ని బొంద పెట్టి పింఛను 2 వెల రూపాయలు నుంచి వచ్చే నెల నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినా వెంటనే 4000 రూపాయలు ఇవ్వబోతున్నాము మీ నియోజకవర్గ అభ్యర్థి పరమేశ్వర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని కోరుతున్నాను. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

## చర్లపల్లి డివిజన్ నాయకులందరికీ ధన్యవాదాలు



కాప్రా, మేజర్‌న్యూస్ : ఉప్పల్ నియోజకవర్గ బీ ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా బండారి లక్ష్మారెడ్డి ని ప్రకటించిన నాటి నుంచి ఎన్నికల ప్రచారంలో పాల్గొని,సహకరించిన డివిజన్ నాయకులు,క్లస్టర్ ఇంచార్జ్ లు,బూత్ ఇంచార్జ్ లు,డివిజన్ బీ ఆర్ ఎస్ పార్టీ అనుబంధ సంఘాల సభ్యులకు, మహిళలకు,వివిధ కాలనీల అసోసియేషన్ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు.రాబోయే రోజుల్లో కూడా ఇలాంటి సహాయ సహకారాలు అందించాలని మనసారా కోరుకుంటూ, ప్రతి ఒక్కరూ కూడా కేసీఆర్ చేసిన అభివృద్ధిని గుర్తించి మరోసారి బీ ఆర్ ఎస్ ప్రభుత్వం ఆధికారం చేపట్టేలా కృషి చేయాలని కోరుకుంటున్నాను.

# ఆలోచించి ఓటెయ్యండి

### ఎమ్మెల్యేగా మాధవరం కృష్ణారావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలి : మాధవరం సందీప్ రావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ఎన్నికల ప్రచారం చివరి ఘట్టానికి చేరుకున్న వేళ కేపిహెచ్బి డివిజన్లోని కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తనయుడు సందీప్ రావు కెపిహెచ్బి డివిజన్లో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది ఏళ్ల కాలంలో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ ముందుకు సాగారు . ఈ నేపథ్యంలో యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు... ఈ సందర్భంగా కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు మాట్లాడుతూ 30వ తేదీన జరుగు ఎన్నికల్లో ప్రతి ఒక్కరు అభివృద్ధికే పట్టం కట్టాలని కారు గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా కేసీఆర్ ఉంటేనే శాంతి భద్రతలు కానీ రైతులు, పరిశ్రమలు కానీ సుభిక్షంగా ఉంటాయని దీనిని అందరూ గమనించి ఆలోచించి ఓటు వేయాలని సూచించారు...

## ఎమ్మెల్యే కేపీ వివేకానంద గెలుపును కాంక్షిస్తూ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ప్రచారం



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెల్యే కేపీ వివేకానంద గెలుపును కాంక్షిస్తూ మంగళవారం పార్టీ ప్రచార కార్యక్రమం చివరి రోజు సందర్భంగా డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసీ బిఆర్ఎస్ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి, కార్పొరేటర్ల ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యాలయం నుండి వందల సంఖ్యలో భారీ ర్యాలీ నిర్వహించారు. నిజాంపేట్ ఆయా డివిజన్ల పరిధిలో జై తెలంగాణ, జై కెసిఆర్, జై బిఆర్ఎస్ అనే నినాదాలతో కేపీ వివేకానంద నాయకత్వం వర్ధిల్లాలి అంటూ భారీ బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, ఎన్ఎంసి బిఆర్ఎస్ అధ్యక్షులు, ఆయా డివిజన్ అధ్యక్షులు, అనుబంధ కమిటీల సభ్యులు, సీనియర్ నాయకులు, యువ నాయకులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు, పార్టీ కుటుంబ సభ్యులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి ప్రజల సంపూర్ణ మద్దతు ఉంది

## రఘునాథ్ యాదవ్‌తో కలిసి బైక్ ర్యాలీలో పాల్గొన్న జగదీశ్వర్ గౌడ్






శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లిలో కాంగ్రెస్ పార్టీకి ఆదరణ పెరుగుతుందని ఎమ్మెల్యే అభ్యర్థి జగదీశ్వర్ గౌడ్ అన్నారు.మంగళవారం శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని ఆదర్శ్ నగర్,బావు నగర్,నెహ్రు నగర్ లలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు రఘునాథ్ యాదవ్ తో కలిసి బైక్ ర్యాలీ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చే ఆరు గ్యారెంటీలతో తెలంగాణ రాష్ట్రంలో సుస్థిరమైన అభివృాఎద్ధి సాధ్యం అవుతుందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి వస్తేనే అన్ని రంగాలలో అభివృాఎద్ధి చెంది అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేకూరుతుందన్నారు.ప్రజలకు కాంగ్రెస్ మేనిఫెస్టోలోని 6 గ్యారెంటీలు వివరించి కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేయాల్సిందిగా అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీలకు ప్రజలలో మంచి స్పందన లభిస్తుందని, కాంగ్రెస్ పార్టీకి అన్నీ వర్గాల నుంచి మద్దతు తెలియజేస్తున్నారని గెలుపు మాదేనని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు,నాయకులు పాల్గొని కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేయాల్సింది గా అభ్యర్థించారు.



# ఒక్క అవకాశం ఇవ్వండి.. ప్రజలకు సేవ చేస్తా

## కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : టికెట్ అనౌన్స్మెంట్ అయినా రోజు నుండి 40 రోజులుగా పార్టీ శ్రేణులు విశ్రాంతి లేకుండా ప్రజల్లో తిరుగుతూ కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను ప్రజల్లోకి తీసుకెళ్తూ ప్రేమ పూర్వకంగా ప్రతి ఓటరును కలుస్తూ కష్టపడుతున్న వారందరికీ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు. ఒక్క అవకాశం ఇవ్వండి కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ప్రజలకు సేవ చేస్తా అని, పిలువు మేర దూరంలో ఉంటూ ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటూ నియోజకవర్గ అభివృాఎద్ధికి కృషి చేస్తానని అన్నారు. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని జగద్గిరిగుట్ట బస్ స్టాప్ వద్ద కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మీ అందరి సంపూర్ణ మద్దతు తెలపాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గారెంటీలను గురించి వివరించి వచ్చే కాంగ్రెస్ ప్రభుత్వంలో మీ సమస్యలు అన్నింటినీ తాను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. వారు హన్మంత్ రెడ్డికి తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు. ఈ కార్యక్రమంలో 126 డివిజన్ ప్రెసిడెంట్ గణేష్ , ఏసురత్నం, నరేందర్ రెడ్డి, వరమ్మతో పాటు కాంగ్రెస్, సీపీఐ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



**300 మందితో భారీ బైక్ ర్యాలీ :** ప్రచారానికి చివరిరోజు కావడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 డివిజన్ గాజులరామారంలోని శ్రీ చిత్తారమ్మ దేవి ఆలయం వద్ద పెద్ద సంఖ్యలో 300 మందితో బైక్ ర్యాలీని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున యువకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించిన తవిడబోయిన గిరిబాబు



ఉప్పల్ మేజర్ న్యూస్ : మంగళవారం నాడు రామంతాపూర్ డివిజన్ ఇందిరానగర్ కాలనీలో ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పరమేశ్వర్ రెడ్డి కి ఓటు వేయాలని ఇంటింటికి ప్రచారం చేసిన రామంతాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి తవిడబోయిన గిరిబాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బిక్షపతి చారి, అబ్దుల్ మతీన్, వహీద్, బెజ్జం యాదగిరి, మేంగ రవి, పబ్బు గణేష్ ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఈనెల 30వ తారీకు జరిగే ఎన్నికల్లో హస్తం గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పరమేశ్వర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు

# అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకే తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘం మద్దతు

## ఏ.రాజేశ్వర్ యాదవ్



హిమాయత్ నగర్ మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘం అధ్యక్షులు ఏ.రాజేశ్వర్ యాదవ్ ఆధ్వర్యంలో కార్యవర్గ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ కి మద్దతుగా ఏకగ్రీవ తీర్మానం చేశామని వెల్లడించారు.ఈ సందర్భంగా రాజేశ్వర్ యాదవ్ మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రములో కూడా లేని బి.సి సంక్షేమ పథకాలు రాష్ట్ర ప్రభుత్వము అమలు చేస్తునందున నవంబర్ 30వ రోజు జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో బి.సి ల మద్దతు బిఆర్ఎస్ పార్టీకే అన్నారు.బి.సిల అభివృాఎధి బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమవుతుందని నమ్ముతున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు ఖర్గే,సోనియా గాంధీ,రాహుల్ గాంధీ రాష్ట్ర కాంగ్రెస్ బీసీ సీనియర్ నాయకులకు అపాయింట్మెంట్ సైతం ఇవ్వకుండా అవమానించారన్నారు.సోనియా గాంధీ,రాహుల్ గాంధీ అగ్రవర్ణాలను, దొరలకు మాత్రమే ప్రాధాన్యత ఇస్తున్నారని ఆవేదన చెందారు.రాహుల్ గాంధీ అధికారంలోకి వచ్చాక కులగణన చేస్తామని అంటున్నాడు,జనాభాలో 56% ఉన్న బీసీ లకు కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ ,సిడబ్ల్యుసి ,పిసిసి ,డిసిసి ఇతర కమిటీలో కాంగ్రెస్ బి.సి నాయకు ఎందుకు ప్రాధాన్యత కల్పించడం లేదని నిలదీశారు.బీసీల పట్ల వ్యతిరేక వైఖరి అవలంబిస్తున్న బీజేపీ పార్టీబి.సి ల ఓట్ల కోసమే బి.సి ముఖ్యమంత్రి అని బీజేపీ కొత్త నాటకం మొదలుపెట్టిందనీ అన్నారు.10 సంవత్సరాలుగా అసెంబ్లీ,పార్లమెంట్ లో బి.సీ బిల్లు ప్రవేశపెట్టకుండా బి.సీ లను వంచించింది అని అన్నారు.కేంద్రంలో బి.సి మంత్రుత్వశాఖ ఏర్పాటు చేయకుండా,కులగణన చేయకుండా బి.సి లపై కపట ప్రేమ చూపిస్తుంది. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీసీలు బీజేపీ పార్టీ తగిన బుద్ధి చెప్తారని రాజేశ్వర్ యాదవ్ అన్నారు.ఈ సమావేశంలో నాయకులు సత్యానారాయణ,జగదీష్ గౌడ్,బాస్కర్ యాదవ్,సంజీవ్,రాహుల్,సాయి వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో అధికారం కాంగ్రెస్ పార్టీదే

### కాంగ్రెస్ పాలనే ప్రజలకు శ్రీరామరక్ష

### ఎమ్మెల్యేగా జగదీశ్వర్ గౌడ్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం... బిసి సంఘర్షణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబాల మహేష్ గౌడ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్, కాంగ్రెస్ పాలనే ప్రజలకు శ్రీరామరక్ష అని.. ఇందిరమ్మ రాజ్యంలోనే పేదలకు మేలు జరుగుతుందని.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని బీసీ సంఘర్షణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబాల మహేష్ గౌడ్ అన్నారు. మంగళవారం ఓ సమావేశంలో అంబాల మహేష్ గౌడ్ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జగదీశ్వర్ గౌడ్ ను ఈనెల 30వ తేదీన జరగబోయే ఎన్నికల్లో చేతి గుర్తుకు ప్రతి ఒక్కరు ఓటు వేసి గెలిపించాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా బిఆర్ఎస్ ప్రభుత్వం పై ప్రజలలో వ్యతిరేక గాలులు ఇస్తున్నాయని ఈసారి తప్పకుండా కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. గడిచిన 10 ఏళ్లలో రాష్ట్రంలో ఏమీ అభివృాఎద్ధి జరగలేదని నీళ్లు, నిధులు నియామకాలలో మోసపూరిత మాటలే తప్ప ఎక్కడ కూడా ప్రజలకు ఉపయోగపడలేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే సోనియా గాంధీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను అమలు చేయడమే కాకుండా సుపరిపాలన అందిస్తామని అన్నారు. బిఆర్ ప్రభుత్వంలో ప్రజలకు అష్ట కష్టాలు పడ్డారని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంనే ప్రజలు సుఖ సంతోషాలతో ఉంటారని అన్నారు. రాష్ట్రంలో సర్వేలన్నీ కాంగ్రెస్ పార్టీకి అంకులంగా వస్తున్నాయని శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలు బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు ఓటు వేసి వృాఎధా చేసుకోవద్దని సూచించారు.

# మలక్‌పేట్‌లో కాంగ్రెస్‌దే విజయం : కాంగ్రెస్ అభ్యర్థి షేక్ అక్బర్



హైదరాబాద్ మేజర్ న్యూస్ : బీజేపీ, బీఆర్ఎస్, ఎంఐఎంలు ఒకే తాను ముక్కలుమలక్‌పేట్ కాంగ్రెస్ అభ్యర్థి షేక్ అక్బర్‌కాంగ్రెస్ పార్టీ ప్రజలను నమ్మితే, ఎంఐఎం పార్టీ నకిలీ ఓట్లను, తమ స్నేహితులైన బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల ఓట్ల చీలికను నమ్ముకుంటూ రిగ్గింగ్ చేసేందుకు కుట్రలు చేస్తుందని మలక్‌పేట్ కాంగ్రెస్ అభ్యర్థి షేక్ అక్బర్ ఆరోపించారు. ఎన్నికల ప్రచారం సోమవారం చివరి రోజు కావడంతో చౌని, ఆజంపురా, ఓల్డమలక్‌పేట్, అక్బర్బాగ్, సైదాబాద్, మూసారాంబాగ్ డివిజన్లలో బైక్ ర్యాలీని నిర్వహించారు. ర్యాలీ అనంతరం మూసారాంబాగ్ ఎస్బీహెచ్ కాలనీ చౌరస్తాలో భారీ బహిరంగ సభలో నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి అక్బర్ ప్రసంగించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ మలక్‌పేట్ అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని, ప్రజలకు పారదర్శకమైన పాలన కాంగ్రెస్ పార్టీ అందిస్తుందన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు ఓటేస్తే అది ఎంఐఎంకు వేసినట్లేననే సత్యాన్ని గ్రహించి మీ ఓటు హక్కును వినియోగించుకోవాలని అక్బర్ ప్రజలను కోరారు. నియోజకవర్గాన్ని విద్య, వైద్య, ఉపాధి రంగాలలో అభివృద్ధి చేయడంతో పాటు ప్రతి కాలనీ, బస్తీలో సరైన మౌలిక వసతులు కల్పించే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందన్నారు. నియోజకవర్గంలోని బస్తీలు, కాలనీలలో పాదయాత్రలు నిర్వహించడం, ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేశామని సమయాభావం వల్ల ఎవరినైనా వ్యక్తిగతంగా కలుసుకోలేకపోతే తప్పుగా భావించొద్దని ఆయన ప్రజలను కోరారు. ఎంఐఎం పార్టీని ఓడించే దమ్ము కాంగ్రెస్ పార్టీకి ఉందని ప్రజలు సంపూర్ణ విశ్వాసంతో ఉన్నారని, ఈ సారి నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమన్నారు. ఎంఐఎం ఓటమి భయంతో మమ్మల్ని ప్రచారం చేయకుండా తమ అధికార బలంతో ఎన్నో అడ్డంకులు సృష్టించిదన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలను నమ్ముకొని ప్రచారం చేస్తే ఎంఐఎం పార్టీ దొంగ ఓట్లను నమ్ముకుంటుందని ఆరోపించారు. తమ నకిలీ ఓట్లతో రిగ్గింగ్ చేసేందుకు అధికార బలాన్ని ఉపయోగించి బుధ, గురువారాలలో ఎంఐఎం గుండాలు ఇంకా రెచ్చిపోతారని, కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు జాగ్రత్తగా ఉండాలన్నారు. దమ్మున్న నాయకుడు– అక్బర్ను అశ్వీరదించండి కాంగ్రెస్ సీనియర్ నాయకులు విజయసింహారెడ్డి మాట్లాడుతూ ఎంఐఎం పార్టీని ఢీకొనే దమ్మున్న కాంగ్రెస్ నాయకుడు మీ ముందున్నాడని, ప్రతి ఒక్కరు ఓటుతో అతనిని అశీర్వదించాలని కోరారు. ఎంఐఎం, బీజేపీ, బీఆర్ఎస్ చీకటి ఒప్పందాలు అందరికి తెలుసని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్లు ఓట్లు చీల్చి ఎంఐఎంను గెలిపించేందుకు ఈ నియోజకవర్గంలో పోటీ చేస్తుంటాయని, ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. మైనార్టీలు కాంగ్రెస్ వైపున్నారని, ఈ నిజాన్ని ఎంఐఎం గుర్తించి మెజార్టీ వర్గానికి చెందిన ఓట్లను భారీగా చీల్చేందుకు కుట్రలు చేస్తున్న విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలన్నారు. రాష్ట్రమంతా మార్పు కోరుకుంటున్నారని, మలక్‌పేట్ ప్రజలు కూడా మలక్‌పేట్లో ఎంఐఎంను ఓడించి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలనే నిర్ణయానికి వచ్చారన్నారు. ఈ సమావేశంలో నాయకులు బాలకృష్ణయాదవ్, గంట కృష్ణ, లింగాల శ్రీనివాస్గౌడ్, బద్దం సురేందర్రెడ్డి, పోలం రవియాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కొల్లా శంకర్‌ను అభినందించిన పవన్ కళ్యాణ్

**-జనసేన ప్రచారంలో కొల్లా శంకర్ కీలకం -ఎంత ఎదిగినా ఒదిగి ఉండే నైజం -అభ్యర్థి గెలుపు లక్ష్యంగా ప్రచారం -అందరిని కలుపుకొని ప్రయాణం -పవన్ కళ్యాణ్ కలిసినా అభ్యర్థి గెలిపిస్తానని హామీ -నిరంతరం జనసేన గెలుపే లక్ష్యంగా ప్రచారం**

కె పి హెచ్ బీ కాలనీ మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ జనసేన మిత్రపక్షాల అభ్యర్థులుగా పోటీ చేస్తున్న తరుణంలో జనసేన అభ్యర్థికి జనసేన నాయకులు కొల్లా శంకర్ పూర్తి మద్దతు ప్రకటించారు. తెలంగాణ రాష్ట్రంలోనే కీలక ప్రాంతమైన కూకట్ పల్లి నియోజకవర్గంలో జనసేన పటిష్టతకు తీవ్రంగా కృషి చేసిన కొల్లా శంకర్ జనసేన ను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి నిరంతరం ఏళ్ల తరబడి శ్రమించారు. ఆయన కృషి ఫలితంగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కూకట్ పల్లి నియోజకవర్గం నుండి పోటీ చేయడానికి ప్రతిష్టాత్మక కూకట్ పల్లి నియోజకవర్గాన్ని పోటీ చేయడానికి నిర్ణయించుకున్నారు. అయితే ఈ నియోజకవర్గం నుండి బిజెపి బలపరిచిన జనసేన అభ్యర్థిగా పోటీ చేస్తున్న ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ కు అన్ని తానే దిక్కై అన్న విధంగా ప్రచారంలో ముందుకు సాగుతున్నారు. ఒకవైపు జనసేనను కదిలిస్తూనే మరోవైపు కొల్లా శంకర్ భారతీయ జనతా పార్టీ శ్రేణులను మమేకం చేస్తూ జనసేన అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ విజయానికి అవిశ్రాంతంగా శ్రమిస్తున్నారు. సభలు, సమావేశాలు, విలేకరుల సమావేశాలు, రౌండ్ టేబుల్ సమావేశాలు, ఇంటింటికి ప్రచారం, పాదయాత్రలు చేస్తూ జనసేన గ్రాఫ్ పెంచేందుకు నిరంతరం శ్రమిస్తున్న శ్రమ అద్వితీయంగా కొనసాగుతోంది. జనసేన ను ముందుకు తీసుకెళుతున్న తరుణంలో జనసేన అధినేత పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ జనసేన నాయకులు కొల్లా శంకర్ ను అభినందించారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు కొల్లా శంకర్ మాట్లాడుతూ నమ్మిన సిద్ధాంతం



కోసం ప్రజాస్వామ్య పద్ధతిలో జనసేన ను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజా ఆమోదం ద్వారా ప్రజలకు సేవలు అందించే దిశగా రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో జనసేన అభ్యర్థి ఉమా రెడ్డి ప్రేమ్ కుమార్ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. జనసేన అధినేత పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నేతృత్వంలో జనసేన తెలంగాణ రాష్ట్రంలో సైతం రాబోయే ఎన్నికల్లో బోని చేసి జనసేన ప్రతిష్టతను కాపాడుకుంటుందని తెలిపారు. జనసేన అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ గెలువు కోసం కృషి చేస్తున్న మిత్రపక్షమైన భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు జనసేన నాయకులు, కార్యకర్తలకు ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రపంచ సాహిత్య కళా ఉత్సవాల బ్రోచర్ ఆవిష్కరణ

**-తెలుగు భాషా అభిమానులందరూ ఆహ్వానితులే -ఆర్గనైజింగ్ ప్రధాన కార్యదర్శి గరిమెళ్ళ రాజేంద్రప్రసాద్**



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్: ప్రపంచంలోనే అతి పెద్ద సాహిత్య సాంస్కృతిక సామాజిక సేవాసంస్థ శ్రీ శ్రీ కళా వేదిక ప్రతి నెలా సాహితీ ప్రభంజనంలో భాగంగా డిసెంబర్ నెలలో 16,17 తారీఖులలో తాడేపల్లిగూడెంలో 30 గంటల 30నిముషాల 30 సెకన్ల పాటు నిరంతరాయంగా శ్రీ శ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ కత్తిమండ ప్రతాప్ సారథ్యంలో, అంతర్జాతీయ సమన్వయకర్త కొల్లిరమావతి ఆధ్వర్యంలో జరుగబోయే ప్రపంచ తెలుగు సాహిత్య-కళా ఉత్సవాలు యొక్క బ్రోచర్ ని తెలంగాణా రాష్ట్ర కార్యదర్శి ,ప్రపంచ తెలుగు సాహిత్య కళా ఉత్సవాల ఆర్గనైజింగ్ ప్రధాన కార్యదర్శి గరిమెళ్ళ రాజేంద్ర ప్రసాద్ గారు అంతర్వేదిలో శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి ఆలయ సన్నిధిలో కార్తీక పౌర్ణమి రోజున కుటుంబ సమేతంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ,ఆయనకు 9 సంవత్సరాల క్రితం తన సాహితీ ప్రస్థానం ఈ అంతర్వేదిలోనే ప్రారంభం అయ్యిందని ,ఇక్కడే ఆయనకు పలుమార్లు ఎన్నో సత్కారాలను అందుకున్నారని .వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ లో కూడా ఆయన పేరు న తొలినమోదు కూడా ఇక్కడే జరిగిందని సంతోషాన్ని వ్యక్తపరిచారు .అలానే కత్తిమండప్రతాప్ గారితో శ్రీ శ్రీ కళావేదిక సంస్థలో అయన ప్రయాణాన్ని కొనసాగిస్తూ నేడు శ్రీ శ్రీ కళావేదిక కార్యక్రమానికి సంబంధించిన బ్రోచర్ ను అంతర్వేదిలో స్వామి వారి సన్నిధిలో ఆవిష్కరణ చేయటం తాను ఎంతో అదృష్టంగా భావిస్తూ ,తెలుగు భాషాభిమానులందరూ ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలని కోరారు . తెలుగు భాషాభివృద్ధికి ,ఔనత్యానికి శ్రీ శ్రీ కళావేదిక ఎప్పుడూ కృషి చేస్తుందని ,ఎందరో కవులను ,కళాకారులను శ్రీ శ్రీ కళావేదిక ప్రోత్సాహాన్ని అందిస్తూ వారికి అండగా ఉంటుందని ఇటువంటి అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకుంటూ సాహిత్యరంగంలో రాణించాలని పిలుపునిచ్చారు.

# మన ఓటు.. మన భవిష్యత్తు..

**కెపిహెచ్‌బి డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు**



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ఈనెల 30వ తేదీన జరుగు సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలని.. ఓటు అనేది మన భవిష్యత్తును నిర్ణయించేదని.. మనం ఎన్నుకున్న నాయకుల ద్వారా మన పరిపాలన సుభిక్షంగా సాగేలా చూసుకోవాలని కెపిహెచ్బి డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది ఏళ్లుగా జరిగిన అభివృద్ధిని ప్రస్తావిస్తూ అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా ముందుకు వెళుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నో ప్రతిష్టాత్మక పనులను కేవలం 10 ఏళ్లలో చేసి చూపించారని తెలిపారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వేలకోట్ల రూపాయలతో కూకట్ పల్లి నియోజకవర్గం అభివృద్ధి చేశారని అన్నారు .ఈ సందర్భంగా తిరిగి మళ్లీ ప్రజలు ఆలోచించి అభివృద్ధికి పట్టం కడతారని ఆశిస్తున్నానని అన్నారు.. అందుకే అందరం కారు గుర్తుపై ఓటు వేసి మాధవరం కృష్ణారావుని అఖండ మెజార్టీతో గెలిపించుకుందామని పిలుపునిచ్చారు.

## ఎన్నికల నేపథ్యంలో మద్యం షాపులు బంద్ చేయాలి



హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ : ఎన్నికల నేపథ్యంలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నవంబర్ 30 వరకు మద్యం షాపులు తెరవకూడదని సికింద్రాబాద్ యూనిట్స్ ఎక్సైజ్ సూపరిం డెంట్ పవన్ కుమార్ తెలిపారు. మంగళవారం నారాయణగూడ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఎస్ హెచ్ ఓ కె.గీతతో కలిసి తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా హిమాయత్ నగర్ వై జంక్షన్ లో ఉన్న అమెజాన్ లిక్కర్ షాపును దగ్గరుండి మూసి వేయించారు. అంతేకాకుండా బెల్టు షాపులను అక్రమంగా నడిపిన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. అనంతరం స్టేషన్ పరిధిలో ఉన్న వైన్ షాపులన్నింటిని సిబ్బందితో కలిసి తనిఖీ చేశారు. అధికారులు ఎన్నికల అయ్యేంతవరకు తమ పరిధిలోని వైన్ షాపులు ,బెల్టు షాపు నిర్వాహకులను పరిశీలిస్తూ ఉండాలని విజ్ఞప్తి చేశారు. షాపు బందు చేసి, రహస్యంగా మందు అమ్మితే వారి లైసెన్స్ రద్దు చేయబడుతుందని సూపరింటెండెంట్ ప్రకటించారు.

## సికింద్రాబాద్ అభివృద్ధి కోసం కాంగ్రెస్‌ను గెలిపించండి

**చివరి రోజు జోరుగా అభ్యర్థి ఆదం సంతోష్ కుమార్ పాదయాత్ర**





సీతాఫలమండి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదం సంతోష్ కుమార్ మంగళవారం చివరి రోజు ఎన్నికల ప్రచారంలో భాగంగా నియోజకవర్గ పరిధిలోని చిలకలగూడా, సీతా ఫలమండి, వారాసి గూడా, కౌసర్ మసీదు, అంబర్ నగర్, సంజీవ్ పురం, అశోక్ నగర్, ప్రాంతాల్లో స్థానిక కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా సంతోష్ కుమార్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి డబ్బులు పంపిణీ చేసి గెలిచేందుకు ఓటర్లను ఆర్థిక, మరియు మద్యంతో ప్రలోభాలకు గురి చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కాంగ్రెస్ 6 గ్యారెంటీలు పేదల యొక్క అభివృద్ధికి సోపానాలు అన్నారు. సికింద్రాబాద్ను అన్ని రంగాల్లో అభివృద్ధి లేకుండా కుటుంబ పాలనలో నిర్వీర్యం చేసి కనీసం స్థానిక కార్పొరేటర్ కు హక్కులు కూడా లేవని ఎద్దేవా చేశారు. సమస్యలు పరిష్కరించకుండా మళ్ళీ ఓటు వేయాలని అడగటం సిగ్గుచేటు అన్నారు. ఆలోచించి స్థానికుడైన తనకు ఓటు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు మాజీ కార్పొరేటర్ ఆదం ఉమాదేవి, అనిల్ కుమార్, జయరాజ్, షకీల్ ఖాన్, కొండల్ వెంకటేశ్వర్ రావు, వహీద్, కంపెల్లి శ్రీనివాస్, శిల్ప చారి, కాంగ్రెస్, టిడిపి, టీవిస్ జేవిసీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిగా చూడాలని ప్రజలు నిర్ణయించుకున్నారు

● అరెకపూడి గాంధీ ● శేరిలింగంపల్లిలో భారీ బైక్ ర్యాలీ...భారీగా పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు,కార్యకర్తలు,అభిమానులు







శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : కేసీఆర్ ను మూడోసారి ముఖ్యమంత్రిగా చూడాలని ప్రజలు ఎప్పుడో నిర్ణయించుకున్నారని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి అరెకపూడి గాంధీ అన్నారు. ఎన్నికల ప్రచారం ముగింపులో భాగంగా మంగళవారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. మియాపూర్ డివిజన్ లో ప్రారంభమైన బైక్ ర్యాలీలో బీఆర్ఎస్ అభ్యర్థి అరెకపూడి గాంధీ, కార్పొరేటర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అరెకపూడి గాంధీ చేసిన అభివృాఎద్ధి, చేయబోయే పనులను వివరించి ఓట్లను అభ్యర్థించారు. నియోజకవర్గంను తాను ఎంతో అభివృాఎద్ధి చేశానని, మరింత అభివృాఎద్ధి జరగాలంటే మళ్ళీ తనకు ఓటు వేసి గెలిపించాలని నియోజకవర్గ ప్రజలను కోరారు. మతాలకు, కులాలకు అతీతంగా ప్రజలు బీఆర్ఎస్ వైపే ఉన్నారన్నారు. అత్యధిక మెజారిటీతో విజయం సాధిస్తానని గాంధీ ధీమా వ్యక్తం చేశారు.వివిధ ప్రభుత్వ పథకాల ద్వారా నిర్మించిన పేద ప్రజల ఇండ్ల రుణాలను మాఫీ చేసి ముఖ్యమంత్రి కేసీఆర్ పేదల పక్షపాతిగా నిలిచారని అన్నారు.తొమ్మిదిన్నర ఏండ్లుగా రాష్ట్రంలో అన్ని వర్గాలకు ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు అబివృాఎద్ధిలో దేశంలోనే నెంబర్వన్గా నిలిపిన కేసీఆర్ను మూడోసారి ముఖ్యమంత్రిగా చూడాలని ప్రజలంతా నిర్ణయించుకున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో శేరిలింగంపల్లి నియోకవర్గంలో బీఆర్ఎస్ భారీ మెజార్టీతో విజయం సాధించడం ఖాయమని పేర్కొన్నారు. కేవలం ఎన్నికల సమయంలో ప్రజల్లోకి వచ్చి హడావుడి చేసే నాయకులను నమ్మే పరిస్థితిలో ఓటర్లు లేరని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీల నేతలు చేస్తున్న ప్రకటనలను ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. ఈ ఎన్నికలతో కాంగ్రెస్ పార్టీకి అడ్రస్ లేకుండా పోతుందన్నారు.



## ఎన్నికల్లో కమలం గుర్తుపై ఓటేసి నన్ను గెలిపించండి.. ప్రజలకు సేవ చేసి రుణం తీర్చుకుంటా : కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : ఎన్నికల్లో కమలం గుర్తుపై ఓటేసి తనను భారీ మెజార్టీ గెలిపిస్తే, ప్రజలకు సేవ చేసి రుణం తీర్చుకుంటానని కూన శ్రీశైలం గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం కుత్బుల్లాపూర్ బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ జీడిమెట్ల డివిజన్లోని మీనాక్షి ఎస్టేట్, స్ప్రింగ్ ఫీల్డ్ కాలనీ, ప్రాగా కాలనీ, జగద్గిరిగుట్ట డివిజన్లోని బీరప్ప, నగర్, సంజయ్ పురి కాలనీ, దేవమ్మ బస్తి కాలనీలలో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 30న జరగబోయే ఎన్నికల్లో కమలం గుర్తుపై ఓటేసి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని ఓటర్లను కోరారు. కుత్బుల్లాపూర్ లో బీజెపి ఓట్లు చీల్చేందుకే బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు డ్రామాలు ఆడుతున్నారని అన్నారు. ఎన్నికలయ్యాక బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఒకటవుతాయన్నారు. కుత్బుల్లాపూర్ అభివృాఎద్ధి కావాలంటే బీజేపీకి ఓటు వేసి తనను గెలిపించాలని అన్నారు. హామీలు నెరవేర్చని చరిత్ర బీఆర్ఎస్ పార్టీదని, మళ్ళీ కేసీఆర్ ని నమ్మితే ఆగం అవుతామని అన్నారు. కుత్బుల్లాపూర్ లో దినసరి కూలీలు, కార్మికులకు ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి, వారి అభివృాఎద్ధికి తోడ్పడతామని అన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రజాసంక్షేమాన్ని పక్కన పెట్టి, కబ్జాలు, దందాలు, దోచుకోవడం, దాచుకోవడమే లక్ష్యంగా పెట్టుకున్నాడని అన్నారు. కుత్బుల్లాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థిని ప్రజా సమస్యల గురించి ప్రశ్నిస్తే నాపై బహిరంగంగా దాడి చేశాడు. కుత్బుల్లాపూర్ ప్రజలారా ఒక్కసారి ఆలోచించండి రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు మీ తీర్పు కోసం ఎదురుచూస్తున్నాయి. మళ్లీ ఇలాంటి రౌడీ ఎమ్మెల్యేని గెలిపిస్తే పేద ప్రజలను కూడా చూడకుండా దాడి చేస్తాడు. నాకు నరేంద్ర మోడీ ఆశీస్సులు ఉన్నాయి. నేను మీ వెనుక ఉంటా ఎన్నికల్లో నన్ను ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించండి. కుత్బుల్లాపూర్ కు ఒక రక్షణ కవచం లాగా పనిచేస్తా అంటూ కూన శ్రీశైలం గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు డా.ఎస్ మల్లారెడ్డి, స్థానిక నాయకులు జేకే శేఖర్ యాదవ్, వున్నా రెడ్డి, బలరాం, సాయినాథ్ నేత కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాల కాంగ్రెస్ అభ్యర్థి ప్రేమ్ సాగర్ రావును ఓడించి బుద్ధి చెప్పాలి

### ఉద్యోగ్, దళిత బహుజన ప్లాట్ ఓనర్స్ సొసైటీ సెక్రటరీ జి.గోపాల్ రావు

హిమాయత్నగర్, మేజర్ న్యూస్ : తమ ప్లాట్లను ఆక్రమించి వేధిస్తున్న మంచిర్యాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కె.ప్రేమ్ సాగర్ రావును ఓడించి బుద్ధి చెప్పాలని ఉద్యోగ, దళిత బహుజన ప్లాట్ ఓనర్స్ సొసైటీ సెక్రటరీ జి.గోపాల్ రావు మంచిర్యాల ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం హైదర్ గూడ లోని ఎన్ఎస్ఎస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ... మధ్యవర్తుల ద్వారా ఒక ప్లాట్ కు రూ.10 లక్షల చొప్పిన ఇస్తానని, తనకు మాత్రమే ప్లాట్లు అమ్మాలని రౌడీలను పెట్టి బెదిరిస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. 1982లో మేడ్చెల్, మల్కాజిగిరి జిల్లాల సరిహద్దు ల్లోని కాప్రా రెవిన్యూడివిజన్ పరిధిలో గల వంపుగూడా గ్రామంలోని 62 ఏకరాల్లో భూముల్లో వేసిన వెంచర్లో ప్లాట్స్ కొనుగోలు చేశామని తెలిపారు. ఈ భూముల సర్వే నెంలు వరుసగా 639,643, 644, 647, 648, 654 ఉన్నామని వెల్లడించారు. ప్లాట్లలో తాము కట్టుకున్న నిర్మాణాలను సైతం తన అనుచరులతో కూల్చివేశాడని ఆగ్రహించారు. తెలంగాణ సీఎంఓ, ప్రిన్సిపల్ సెక్రటరీ నర్సింగారావు అండదండలతో ఈ ఆగడాలకు పాల్పడుతున్నాడని, లా అండ్ ఆర్డర్ సమస్య అంటూ తమ ప్లాట్ల వద్దకు రావొద్దంటూ పోలీసులు సైతం వత్తాసు పలుకుతున్నారని ఆరోపించారు. వృాఎద్ధులమైన తమ ప్లాట్లు తమకు ఇప్పించకపోతే తమకు మరణమే శరణం అని అధికారులకు స్పష్టం చేశారు. రెవిన్యూ అధికారులు సర్వేచేసి తమ భూమలుగా తేల్చారని చెప్పారు. హైకోర్టు సైతం తమకే అనుకూలంగా తీర్పు ఇచ్చిందని అన్నారు.

## నాన్నలా పనిచేస్తా .... ఆశీర్వదించండి



హిమాయత్ నగర్ మేజర్ న్యూస్ : నాన్న పీజేఆర్ లా ప్రజల కోసం నిరంతరం పనిచేస్తానని, హస్తం గుర్తుపై ఓటేసి తనను గెలిపించాలని ఖైరతాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పి. విజయ రెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం పార్టీ కార్యకర్తలతో కలిసి హిమాయత్ నగర్ డివిజన్లో దాదాపు 500 బైకులతో ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ రెడ్డి టాప్ లెస్ వాహనంపై నిలుచుని ప్రజలకు దండం పెడుతూ తనను ఆశీర్వదించాలని ఓటర్లను వేడుకున్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలతో పేద ప్రజల జీవితాల్లో ప్రశాంతత నెలకొంటుందని అన్నారు .పెన్షన్లు ,గ్యాస్ ,ఇందిరమ్మ ఇండ్లు ,ఉద్యోగాలు, త్రాగునీరు ,రోడ్లు ప్రజలందరికీ అందుబాటులో ఉంచుతామని ప్రకటించారు. తన తండ్రి పీజేఆర్ కృాఎష్ణా జలాలను నగరానికి తెచ్చి ప్రజల దాహార్తిని తీర్చిన ప్రజా నాయకుడు అన్నారు. పేదల కోసం సొంత పార్టీ నేతలతోనే పోరాటం చేసిన గొప్ప మనసున్న నాయకుడు తన తండ్రి గారు అన్నారు. కార్మిక నేతగా ప్రజా జీవితాన్ని ప్రారంభించి , వారి కనీస వేతనాల కోసం నిరంతరం కొట్లాడిన కార్మిక పక్షపాతి పీజేఆర్ అన్నారు .కనుక నన్ను ఆశీర్వదిస్తే తన తండ్రి బాటలోనే నడుస్తూ ,వారి ఆశయాలకి అనుగుణంగా ప్రజల మధ్యలో ఉంటానని ఈ సందర్భంగా ప్రకటించారు. ఈ ర్యాలీలో పార్టీ కార్యకర్తలు ముఖ్య నేతలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## మహాత్మా జ్యోతిబా పూలేకు జగన్నాథం నివాళులు



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃమహాత్మా జ్యోతి బా పూలే వర్ధంతిని పురస్కరించుకొని ఎల్బీనగర్ చౌరస్తాలో ఉన్న పూలే విగ్రహానికి అఖిల భారత విశ్వకర్మ మహాసభ అధ్యక్షులు కౌలె జగన్నాదం పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలోని అంటరానితనాన్ని, కులపరమైన వివక్షను, అన్యాయాలను రూపుమాపడానికి సామాజిక అసమానతలపై అలుపెరగని పోరాటం చేసి అణగారిన వర్గాల విద్యాభివృద్ధికి తన జీవితాన్ని ధార పోసిన మహాత్ముడు మహిళలకు విద్యావకాశం కల్పించిన సంఘసంస్కర్త మహాత్మా జ్యోతిబా పూలే అని గుర్తు చేశారు. నేటి తరం ఆయన ఆశయ సాధన కోసం ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు.

## ఆటో యూనియన్, స్విగ్గి సభ్యులతో రాహుల్ సమావేశం

### యూసుఫ్ గూడా మహమూద్ ఫంక్షన్ హాల్‌లో చర్చ

### హాజరైన అజారుద్దీన్, నవీన్ యాదవ్

### ఆటోలో ప్రయాణించిన రాహుల్ గాంధీ



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: ఏఐసీసీ నాయకుడు. ఎంపీ రాహుల్ గాంధీ జూబ్లీహిల్స్ నియోజకవర్గం యూసఫ్ గూడా మహమూద్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశం లో ఆటో యూనియన్ సభ్యులతో, స్విగ్గి సభ్యులతో చర్చ జరిపారు. పరిస్థితి గతులగురించి తెలుసుకొని వాళ్లకు భరోసా కల్పించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని రంగాలవారికి అభివృాఎద్ధి పదం లో నడిపిస్తామని అన్నారు. జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అజారుద్దీన్ ని జూబ్లీహిల్స్ లో గెలిపించాలని విజ్ఞప్తి చేసారు. జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నవీన్ యాదవ్ రాహుల్ గాంధీకి స్వాగతం పలికారు. అనంతరం యూసఫ్ గూడా మహమూద్ ఫంక్షన్ హాల్ నుంచి కొద్దీ దూరం అజారుద్దీన్ తో పాటు రాహుల్ ఆటో లో ప్రయాణించారు.



# శేరిలింగంపల్లిలో భారీ మెజారిటీతో గెలిచి గులాబీ జెండా ఎగురవేస్తాం

**బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ద్విచక్ర ర్యాలీ నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ప్రభుత్వ విప్ అరెకపూడి గాంధీ**





కూకట్ పల్లి మేజర్ న్యూస్, శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగరావు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ద్విచక్ర ర్యాలీ ని ప్రభుత్వ విప్ అరెకపూడి గాంధీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో అభివృద్ధి, సంక్షేమం అనే నినాదంతో 9 వేల కోట్ల రూపాయల నిధులతో శేరిలింగంపల్లి నియోజకవర్గం ను అభివృద్ధి చేశామని తెలిపారు. రాబోయే ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ విజయమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నాం అని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీ కి శ్రీరామ రక్ష అని ప్రభుత్వ విప్ గాంధీ తెలియచేసారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ తొమ్మిది ఏండ్లలో చేసిన అభివృద్ధి ,సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ఓట్లు అడుగుతున్నట్లు ప్రభుత్వ విప్ గాంధీ తెలిపారు. అత్యధిక భారీ మెజారిటీతో విజయం సాధించడం ఖాయం అని, ఈ విజయం ను ముఖ్యమంత్రి కేసీఆర్ కి కానుకగా ఇస్తామని ప్రభుత్వ విప్ గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు

## విశిష్ట అతిథులు, స్కాలర్స్ నడుమ 4465 మంది విద్యార్థులకు డిగ్రీలను ప్రదానం చేసిన కె ఎల్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ



హైదరాబాద్ , మేజర్ న్యూస్ : భారతదేశంలో ప్రముఖ విశ్వవిద్యాలయంగా పరిగణించబడుతున్న కె ఎల్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ తమ పదమూడవ వార్షిక స్నాతకోత్సవాన్ని ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమం అకడమిక్ ఎక్సలెన్స్ పరంగా ఒక ముఖ్యమైన వేడుకగా గుర్తించబడింది. ఈ కార్యక్రమం లో 4465 మంది గ్రాడ్యుయేటింగ్ విద్యార్థులు తమ ఉన్నత విద్యా ప్రయాణాలను విజయవంతంగా పూర్తి చేసారు. గొప్ప విద్యా వేడుకల సందర్భంగా క్యాంపస్ పండుగ వాతావరణం ను సంతరించుకుంది, సాధించామన్న భావన విద్యార్థుల నడుమ ప్రతిధ్వనించింది. విద్యార్థులు ఉత్సాహంగా తమ భవిష్యత్తును ఊహించుకున్నారు, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు గర్వం మరియు సంతృప్తితో ఉబ్బి తబ్బిబ్బయారు , అందరూ చిరస్మరణీయమైన ఆనందాల వాతావరణానికి తోడ్పాటు అందించారు. వివిధ విభాగాలలో 219 పిహెచ్డి డిగ్రీలు, 449 పోస్ట్-గ్రాడ్యుయేట్ డిగ్రీలు, 3797 అండర్ గ్రాడ్యుయేట్ డిగ్రీల తో సహా మొత్తం 4465 డిగ్రీల ప్రదానం కార్యక్రమం లో జరిగింది.

# కూకట్‌పల్లిలో శెట్టిబలిజలు జనసేనకు మద్దతు

**-సమావేశం ఏర్పాటు చేసి మద్దతు తెలిపిన శెట్టిబలిజ సంఘం -జనసేన అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్‌ను గెలిపిస్తాం**

**-సమావేశానికి హాజరైన బిజెపి మైనార్టీ మోర్చా నాయకులు షేక్ షాజహాన్**



కూకట్ పల్లి, మేజర్ న్యూస్: శెట్టిబలిజలు రాబోయే ఎన్నికల్లో జనసేన ను గెలిపించాలని నిర్ణయం తీసుకున్నారు. జనసేన అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ కు పూర్తి మద్దతు ప్రకటించారు. రాష్ట్ర జనసేనపార్టీ ఆదేశాలమేరకు రాష్ట్ర జనసేన పార్టీ పి ఎ సి సభ్యులు, ముమ్మిడివరం నియోజకవర్గ ఇంచార్జ్ పితాని బాలకృష్ణ హాజరయ్యారు. కూకట్ పల్లి నియోజకవర్గంలో జనసేన బీజేపీ పార్టీల ఉమ్మడి అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ కు పూర్తి మద్దతుగా ఎలక్షన్ కాంపెయినింగ్ కు వెళ్లి రంగారెడ్డి నగర్ శెట్టిబలిజ సమైక్య సంఘం కులపెద్దలను, శెట్టిబలిజ సోదరులను కలిసి జనసేనపార్టీ కి మద్దతు తెలుపవలసిందిగా కోరారు. ఈ సమావేశానికి హాజరైన బిజెపి మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకులు షేక్ షాజహాన్ మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఇవ్వడంలో ఆనాటి అధికారపక్షం వంతు ఎంతయిందో దానికి పూర్తి మద్దతు ప్రకటించిన ఘనత సార్ భారతీయ జనతా పార్టీలని అన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు కొల్లా శంకర్, మండలి దయాకర్, బిజెపి నాయకులు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ పోలింగ్‌కు నేను రెడీ

**-గెలుపు ఉందేది కాంగ్రెస్ యే -శేరిలింగంపల్లి షేర్ ఖాన్ జగదీశ్వర్ గౌడ్**

**-రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయం తథ్యం**

**-ఆఖరి రోజు భారీ బైక్ ర్యాలీలో పాల్గొన్న సత్తూరు శిరీష**



కూకట్ పల్లి, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాయడం ఖాయమని అవన్నీ స్వచ్ఛంద సంస్థ అధినేత కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు సత్తూరు శిరీష ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా శేరి లింగంపల్లి నియోజకవర్గం లోని ఆల్విన్ కాలనీ డివిజన్ లో కాంగ్రెస్ అభ్యర్థి జగదీశ్వర్ గౌడ్ గెలుపుకు విశేషంగా కృషి చేస్తున్న శిరీష ఆఖరి రోజు ప్రచారంలో సైతం పాల్గొన్నారు. గత 15 రోజులుగా కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం సభలు, సమావేశాలు, రౌండ్ టేబుల్ సమావేశాలు, ఓటర్ల ఇంటింటికి తిరిగి పాదయాత్రలు చేస్తూ కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. మంగళవారం ఆఖరి రోజు కావడంతో భారీ ర్యాలీ ద్విచక్ర వాహనాల ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో సత్తూరు శిరీష పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్తూరు శిరీష మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని శేరిలింగంపల్లి నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న జగదీశ్వర్ గౌడ్ గెలుపు తథ్యం అని అన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చినప్పటినుండి ఆఖరి రోజు వరకు కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం ప్రచారం చేసిన తనకు సహకరించిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మిత్రులు, శ్రేయోభిలాషులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## 'ముషీరాబాద్‌లో బీఆర్ఎస్ గెలుపు ఖాయం'-ముఠాగోపాల్



బైక్‌ర్యాలీ,ఎన్నికల ప్రచారం లో బీఆర్ఎస్ నేతలు ఎన్నికల చివరి ప్రచారంలో జోష్ నింపారు. యువనేత ముఠాజయసింహ పాల్గొన్నారు.ముషీరాబాద్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే ముఠాగోపాల్ ఎన్నికల ప్రచారం లో పాల్గొన్నారు. ఎన్టీఆర్ స్టేడియం,బీమా మైదానం, బండమైసమ్మ,ఏవీ కాలేజీఅంబేద్కర్ కాలేజీ ,దయారా మార్కెట్, ఈశ్వర్ లక్ష్మి హాస్పటల్ మీదుగా మొత్తం అన్ని డివిజన్లలో సుమారు 43 ప్రాంతాల్లో చివరి రోజు ప్రచారం జరిగింది.బైక్‌ర్యాలీలు,పాదయాత్రలు, ఎన్నికల ప్రచార రథాలు..తీన్‌మార్‌డ్యాన్స్‌లతో ప్రచారజోరు సాగింది.అర్హులైన అందరికి సంక్షేమ పథకాలు అందించామని ఎమ్మెల్యే ముఠాగోపాల్ ఓటర్లకు న్యూస్ లెటర్లను పంపిణీ చేసారు. అనేక అభివృద్ధి కార్యక్రమాలను నియోజకవర్గం బాగుకోసం చేసామని ముఠాగోపాల్ పేర్కొన్నారు. మరోసారి ఓటర్లు బీఆర్ఎస్‌కు ఓటువేయాలని ముఠాగోపాల్ కోరారు. ఆసరా,కళ్యాణలక్ష్మి, కేసీఆర్ కిట్లు, రైతుబంధు, బీసీ బంధు, దళిత బందు, డబల్ బెడ్‌రూం ఇళ్ళు, ఇలా అన్ని సంక్షేమ పథకాలను అమలు చేయడం ద్వారా సామాన్యుని జీవనప్రమాణాలు పెరిగాయని యువనేత ముఠాజయసింహ ఎన్నికల ర్యాలీలో మాట్లాడుతూ పేర్కొన్నారు. హైదరాబాద్ విశ్వనగరంగా తీర్చిదిద్దడం మంత్రి కేటీఆర్ దార్శనికత ఆదర్శవంతమైందన్నారు.ప్రజారంజకపాలన అందిస్తున్న బీఆర్ఎస్ ను ముషీరాబాద్ ప్రజలు మరోసారి గెలిపించాలని ముఠాజయసింహ పేర్కొన్నారు. -ముషీరాబాద్,మేజర్‌న్యూస్

## చంపాపేట్ డివిజన్‌లో చివరి రోజు హోరెత్తిన కాంగ్రెస్ పార్టీ ప్రచారం



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్: చంపాపేట్ డివిజన్ లో ఎన్నికల ప్రచారం చివరి రోజు మంగళవారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి నాయకులు గోపాల్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఎల్బీ నగర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మధు యాష్కీ గౌడ్ గెలుపు కోసం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అటు రాష్ట్రంలో ఇటు ఎల్బీనగర్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయం అయినదనీ, కేవలం ప్రత్యర్థి పై మెజార్టీ కోసమే ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో అధికార పార్టీ ఎమ్మెల్యే ఏకపక్ష పాలనతో ప్రజలు విసిగి పోయి మార్పును కోరుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన ఆరు గ్యారెంటీ ల మేనిఫెస్టో ప్రజలను ఆలోచింపజేస్తుందని, ముఖ్యంగా మహిళలు ఆరు గ్యారంటీలపై ఆసక్తి చూపుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మిద్దెల జితేందర్, జిట్టా సురేందర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి,ప్రవీణ్ గౌడ్, బద్రీనాథ్, రవీందర్ గౌడ్, రవీందర్ గౌడ్ లు పాల్గొనారు.

## 'బీజేపీ అభ్యర్థి పూసరాజును గెలిపించండి' : పూసశ్రీకృష్ణ

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ :స్థానికుడైన బీజేపీ అభ్యర్థి పూసరాజును ముషీరాబాద్ నియోజకవర్గంలో గెలిపించాలని బీజేపీ నేత పూస శ్రీకృష్ణ పేర్కొన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి ముఠాగోపాల్ టీడీపి నుండి టీఆర్ఎస్‌లోకి వచ్చాడని పేర్కొన్నారు. గత ఎన్నికల్లో గెలిచి అధికారాన్ని అనుభవించాడని అన్నారు.నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి ఎం.అంజన్‌కుమార్ యాదవ్ రెండు సార్లు సికింద్రాబాద్ నియోజకవర్గం నుండి ఎంపీగా గెలిచి లాభపడ్డాడన్నారు. స్థానికుడైన పూసరాజు కు ప్రజలు గెలిపించాలని కోరారు. తొలిసారి పోటీచేసేందకు పూసరాజుకు బీజేపీ నుండి అవకాశం రావడం సంతోషకరమన్నార.స్థానికనాయకుడికి సీటు ఇవ్వాలని డిమాండ్ చేసే నేతలు సీటు వచ్చిన స్థానికుడి కి మద్దతు ఇవ్వకుండా పార్టీలు మారడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుందన్నారు.స్థానికుడు- పార్టీలు రెండింటిలో తమ స్వార్థం కోసం నేతలు ఇష్టం వచ్చిన దానికి ప్రాధాన్యత ఇవ్వడం హాస్యాస్పదమని పూసశ్రీకృష్ణ పేర్కొన్నారు. తమ కుటుంబానికి తొలిసారి బీజేపీ నుండి సీటురావడంతో తాము పూసరాజుకు సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని , నూరుశాతం గెలుపే లక్ష్యంగా ఎన్నికల ప్రచారం చేసామన్నారు.తన తమ్ముడు పూసరాజుగెలుపు తథ్యమని బీజేపీనేత పూసశ్రీకృష్ణ బీజేపీ క్యాంపు కార్యాలయంలో మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ పేర్కొన్నారు.

## వివిధ సామాజిక వర్గాల ఓటు బ్యాంకు చీలికపైనే పార్టీల గెలుపు ఆశలు!

# ముషీరాబాద్‌లో త్రిముఖ పోటీ





ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : బీఆర్‌ఎస్ దళిత బంధు ఇచ్చింది.కానీ అందరికి అందలేదని,గెలిచాక ఈ పథకం కొనసాగుతుందని బీఆర్‌ఎస్ చెబుతుంది. ఉమ్మడి ఏపీలో ఎన్నికలు ప్రారంభమైన నాటినుండి కాంగ్రెస్‌కు ఓటు బ్యాంకుగా దళితులే ముందు వరసలో ఉండేవారు .సంప్రదాయ ఓటు బ్యాంకుగా దళితులు కాంగ్రెస్‌కు పెట్టని కోటగా ఉన్నారు. ఇప్పుడు గతంలోని ఈ ఓటు బ్యాంకు తిరిగి కాంగ్రెస్ వైపు తిరిగే అవకాశం ఉంది.తెలంగాణలో సహజంగానే మాదిగ సామాజిక వర్గం ఎక్కువ అనేది నిజం. ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణకు ఎంఆర్‌పీఎస్ కు బీజేపీ తాజాగా హామీ ఇస్తుంది.బీజేపీకి ఓటువేయమని ఎంఆర్‌పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ కోరుతున్నారు. ఎస్సీ రిజర్వేషన్‌కు పీఎం మోడి నగరంలో జరిగిన బహిరంగ సభలో ప్రకటించడం,అందుకు అనుగుణంగా కేంద్రంలో వర్గీకరణకు అనుకూలంగా పావులు కదలడంతో మందకృష్ణ హర్షం వ్యక్తం చేసారు.మాదిగలు బీజేపీకి మద్దతు ఇవ్వాలని మందకృష్ణ ప్రకటించారు.దీంతో దళితుల ఓట్లు ఏపార్టీకి పడతాయో అయోమయంగా ఉంది.బీజేపీ బీసీ సీఎం హామీని ముందుకు తీసుకువచ్చింది. కాంగ్రెస్‌కు ఓటువే స్తే రెడ్డి సామాజిక వర్గం, బీఆర్ఎస్ కు ఓటు వేస్తే వెలమ సామాజిక వర్గం ఆధిపత్యం ఉంటుండంతో జనాభాలో అధికశాతం ఉన్నబీసీలు బీజేపీకి ఓటువేసే అవకాశం ఉంది.కానీ ముషీరాబాద్ నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ అభ్యర్థి ముఠాగోపాల్ ,బీజేపీ అభ్యర్థి పూసరాజులు గంగపుత్రసామాజిక వర్గానికి చెందిన వారు కావడం విశేషం, కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి ఎం.అంజన్‌కుమార్ యాదవ సామాజిక వర్గానికి చెందిన వాడు.ముగ్గురూ బీసీలే కావడం విశేషం.మరి బీసీ ఓటు బ్యాంకు చీలే అవకాశం ఉంది.బీఆర్‌ఎస్–బీజేపీలు ఒకే సామాజిక వర్గం కావడంతో గంగపుత్రుల ఓటు బ్యాంకు చీలే ప్రమాదం ఉంది.మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ బీఆర్‌ఎస్‌లో మంచి స్థాయిలో ఉండటం వల్ల ముషీరాబాద్‌లోని యాదవ సామాజిక వర్గం ఓట్లపై తలసానిప్రభావం ఉండే అవకాశం ఉంది.యాదవ ఓట్లుకూడా చీలే అవకాశం ఉంది. బీఆర్‌ఎస్–బీజేపీలకు పార్టీశ్రేణులే బలం.కాంగ్రెస్ అభ్యర్థి అంజన్‌కుమార్ యాదవ్ గతంలో రెండు సార్లు ఎంపీగా పనిచేసిన రాజకీయ అనుభవం,అనుచర గణం కూడా బలంగా ఉంది.కాంగ్రెస్ సీనియర్‌నేతలు అంజన్‌కు బాసటగా నిలుస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో భారీగా జనసమీకరణతో జరిగిన పాదయాత్రలు,కార్నర్ మీటింగ్‌లు జోరుగా సాగాయి.అన్ని డివిజన్లలో కాంగ్రెస్ పాదయాత్రలు జోరుగా సాగాయి.బీఆర్‌ఎస్ అభ్యర్థి ముఠాగోపాల్‌ను బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థిగా ముందుగా ప్రకటించడంతో ఎన్నికల ప్రచారం బీఆర్‌ఎస్ అన్ని పార్టీలకంటే ముందుగానే ప్రారంభించడం విశేషం.బీజేపీ స్థానికుడు కావడం,నియోజకవర్గంలో మెజార్టీ కార్పొరేటర్లు బీజేపీ వైపే ఉన్నారు. ప్రచారంలో మూడుపార్టీలు బలంగానే ఉన్నాయి.మైనార్టీ ఓట్లు బీఆర్‌ఎస్ పక్షాన ఉన్నాయి.ఎంఐఎం–బీఆర్‌ఎస్ మిత్రపక్షాలు కావడం ఇందుకు దోహదం చేసింది.కానీ భోలక్‌పూర్ మాజీ కార్పొరేటర్ వాజిద్ హుస్సేన్ కాంగ్రెస్‌కు మద్దతుగా నిలిచారు.ప్రచారంలో అంజన్‌కు అండగా నిలిచారు.ప్రచారంలో కాంగ్రెస్ వెంట ముస్లింలు కలసి వచ్చారు.ముస్లింలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారనే ప్రచారం సాగుతుంది. కేంద్ర ప్రభుత్వం త్రిపుల్ తలాక్ ను రద్దు చేయడంతో ముస్లింలు తమ వైపే ఉన్నారని బీజేపీ ఆశపెట్టుకుంది. ఎంఐఎం పార్టీ ముస్లింపక్షాన ఉందనేనిబద్ధత పై ముస్లింల్లో కూడా అనుమానాలు ఉండటంతో ముస్లిం ఓట్లు చీలే అవకాశం ఉంది. దళితులు, గంగపుత్రులు,ముస్లింలు,బీసీలు..ఇలా ఓటుబ్యాంక్ లకు గండిపడి ఎటు వైపు మొగ్గుతాయో ఆ పార్టీనే ముషీరాబాద్‌లో గెలిచే అవకాశం ఉందనడంలో సందేహం లేదు. మూడుపార్టీలూ ప్రచారంలో పోటీపడ్డాయి.మొత్తంపై నియోజకవర్గంలో బీఆర్‌ఎస్,కాంగ్రెస్,బీజేపీ ల మధ్య త్రిముఖ పోటీ కొనసాగుతుంది. ఓటర్లు ఎవర్ని గెలిపిస్తారో చూడాలి.ప్రచార హోరు ముగిసింది. ఓటరు తీర్పే మిగిలి ఉంది.

## రౌడీలను, కబ్జాదారుల ఆగడాలను అరికట్టాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం రావాలి : కె.పి. విశాల్‌గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ :రౌడీలను, కబ్జాదారుల ఆగడాలను అరికట్టాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని, స్వార్ధ అహంకార ప్రభుత్వాన్ని గద్దె దింపాలంటే, ఇందిరమ్మ రాజ్యం మళ్లీ రావాలంటే ఈ నెల 30వ తేదీన జరిగే శాసనసభ ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటువేసి కొలను హనుమంతరెడ్డిని అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని కె.పి. విశాల్గౌడ్ కోరారు. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని 132 జీడిమెట్ల డివిజన్ యాదిరెడ్డిబండ, రంగారెడ్డి బండ, 131 సుభాష్నగర్ డివిజన్ భాగ్యలక్ష్మి కాలనీ, 127 రంగారెడ్డి నగర్ డివిజన్ గూడెన్మెట్, గురుమూర్తినగర్లో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కె.పి. విశాల్గౌడ్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గురుమూర్తి నగర్ నుంచి బిజెపి 127 డివిజన్ యువమోర్చా ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, సాయి, నాని, పండు, శ్రీధర్, ప్రకాష్ తదితరులు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కె.పి. విశాల్గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం కె.పి. విశాల్గౌడ్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం తెచ్చింది కాంగ్రెస్ పార్టీ అనీ, తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అనీ, పరిశ్రమలు స్థాపించింది కాంగ్రెస్ పార్టీ అనీ, ప్రాజెక్టులను నిర్మించింది కాంగ్రెస్ పార్టీ అనీ, గతంలో కాంగ్రెస్ పార్టీ హయాంలో రాజీవ్ ఆరోగ్యశ్రీని ప్రవేశపెట్టి పేదవారికి ఉచిత వైద్యాన్ని అందించిందని, రాజీవ్ గృహకల్ప, ఇందిరమ్మ ఇండ్లు నిర్మించింది కాంగ్రెస్ పార్టీ అనీ దేశాన్ని, రాష్ట్రాన్ని అభివృద్ధి పరిచింది కాంగ్రెస్ పార్టీ అనీ, అన్ని వర్గాల వారికి చేయూతనిచ్చింది కాంగ్రెస్ పార్టీ అనీ కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ కార్పోరేషన్, బీసీ కార్పోరేషన్, మైనారిటీ కార్పోరేషన్లను ఆనాడే ప్రవేశపెట్టి పేద ప్రజలకు ఉపాధి కల్పించింద కాంగ్రెస్ పార్టీ అని ఇవన్నీ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను తెలిపారు. కానీ ప్రస్తుత ప్రభుత్వం వాటి పేర్లు మార్చి దళిత బంధు, బీసీ బంధు, మైనారిటీ బంధు అని కొత్త పేర్లుపెట్టి ప్రజలను మోసం చేస్తోందన్నారు. కాంగ్రెస్ కా హాత్ గరీబోంకా సాత్ అన్నారు. ఈ కార్యక్రమంలో 127 రంగారెడ్డినగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెరిక శివ, కాంగ్రెస్ పార్టీ నాయకులు గరిగె రమేష్, బుచ్చిరెడ్డి, కారెం ప్రకాష్, టి.శ్రీను, గురవారెడ్డి, శ్రీనివాస్ ముదిరాజ్, శ్యామ్, పీటర్, మురళి, చిన్నమ్మ, లక్ష్మిరెడ్డి, లక్ష్మి, ప్రవీణ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

### సీతాఫలమండిలో బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావుకు మద్దతుగా బైక్ ర్యాలీ



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సీతాఫలమండి డివిజన్ లో బీఆర్ఎస్ భారీగా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీతాఫలమండి కార్పొరేటర్ సామల హేమ బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావుకు కొమురవెల్లి చిత్రపటాన్ని బహుకరించిన పజ్జన్న అభిమాని



సీతాఫలమండి, మేజర్ న్యూస్: బీఆర్ఎస్ ప్రచారంలో అభ్యర్థి పద్మారావు కు వారాసిగూడాలోని ఫోటో షాప్ యజమాని కొమురవెల్లి మల్లన్న చిత్రపటాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బోళ్ల సుమిత్ యాదవ్, స్థానిక పద్మారావు అభిమానులు, స్థానికులు పాల్గొన్నారు.

### ప్రధాని మోడీని కలిసిన బీజేపీ నాయకుడు న్యాయవాది భాస్కర్ గిరి



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సోమవారం రోజున హైద్రాబాద్ ఎయిర్ పోర్ట్‌లో ప్రధాని మోడీకి స్వాగతం పలికిన బీజేపీ సీతాఫలమండి నాయకుడు హైకోర్ట్ న్యాయవాది భాస్కర్ గిరి.

## బిజెపి అభ్యర్థి మేకల సారంగపాణి బైక్ ర్యాలీ



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ నియోజకవర్గంలో చివరి రోజు ప్రచారంలో భాగంగా సీతాఫలమండి, బౌద్ధనగర్, మెట్టుగూడ, తార్నాక, అడ్డగుట్ట తదితర ప్రాంతాల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి మేకల సారంగపాణి కి మద్దతుగా భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

### ఉద్యమ ఆకాంక్షల సాధన 'కాంగ్రెస్' ద్వారానే సాధ్యం: ప్రొ.కోదండరాం

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ :ఉద్యమ ఆకాంక్షల సాధన కాంగ్రెస్ ద్వారానే సాధ్యమవుతాయని కాంగ్రెస్‌కు మద్దతు ఇచ్చి గెలిపించాలని తెలంగాణ జనసమితి అధినేత ప్రొ.కోదండరాం ఓ పత్రికాప్రకటనలో కోరారు. ముషీరాబాద్ నియోజక వర్గంలో కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి ఎం.అంజన్‌కుమార్ యాదవ్‌ను గెలిపించాలని ఆయన కోరారు. రాజ్యాంగ విలువలకు తిలోదకాలిచ్చి,రాష్ట్రంలో కుటుంబపాలన సాగిస్తున్నారని బీఆర్ఎస్‌ను ఓడించాలని కోరారు. నిరుద్యోగులకు ఉద్యోగ కల్పనలో బీఆర్ఎస్ ఘోరంగా విఫలమైందన్నారు. ప్రజాపరిపాలనకు కాంగ్రెస్‌ను గెలిపించాలని ,అంజన్‌కుమార్ యాదవ్‌కు ప్రజలు మద్దతు పలకాలని ఆయన కోరారు.తెలంగాణ జనసమితి ఈ సందేశాన్ని కరపత్రాల ద్వారా నియోజకవర్గంలో విస్తృతంగా ప్రచారం చేసిందన్నారు.

# భారతీయ ఒలింపిక్ బాక్సర్, పద్మవిభూషణ్ మేరీ కోమ్‌కు సంకల్ప్ కిరణ్ పురస్కారం






మాదాపూర్,మేజర్ న్యూస్ : మాదాపూర్,మేజర్ న్యూస్ : సంకల్ప్ దివస్ 2023'లో భాగంగా హైదరాబాద్ లోని సంప్రదాయ వేదిక, శిల్పారామం లో జరిగిన కార్యక్రమంలో భారతీయ ఒలింపిక్ బాక్సర్, రాజకీయ నాయకురాలు మాజీ పార్లమెంటు సభ్యురాలు, రాజ్యసభ సభ్యురాలు, పద్మవిభూషణ్ అవార్డు గ్రహీత మేరీ కోమ్ 'సంకల్ప్ కిరణ్ పురస్కార్' అందుకున్నారు. భారతదేశంలోని ప్రముఖ రియల్ ఎస్టేట్ ఆతిథ్య సంస్థల్లో ఒకటైన సుచిర్ ఇండియా సీఎస్ఆర్ విభాగమైన సుచిర్ ఇండియా ఫౌండేషన్ ఏర్పాటు చేసిన సంకల్ప్ కిరణ్ పురస్కార్ అవార్డు ఏర్పాటు చేశారు. మానవతావాది, ప్రముఖ వ్యాపార వేత్త లయన్ డాక్టర్ వై.కిరణ్ జన్మదినం సందర్భంగా సంకల్ప్ దివస్' ప్రతి సంవత్సరం నవంబర్ 28 న జరువుకుంటారు. ఈ సంవత్సరం సంప్రదాయ వేదిక, శిల్పారామం లో అద్భుతంగా జరిగింది.ఈ అవార్డును మేరీ కోమ్ కు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్లోని బ్రిటిష్ డిప్యూటీ హైకమిషనర్ గారెత్ విన్ ఓవెన్ అందజేశారు. ఈ సందర్భంగా లయన్ డాక్టర్ వై.కిరణ్ వారి తో కలిసి పలు అవార్డులను అందజేశారు.పురస్కారం అందుకోవడం పట్ల పద్మవిభూషణ్ మేరీకోమ్ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, సంకల్ప్ కిరణ్ పురస్కారానికి ఎంపికైనందుకు చాలా సంతోషంగా ఉంది.డాక్టర్ వై.కిరణ్ తన పుట్టినరోజును జరువుకోవడానికి ఒక ప్రత్యేకమైన రోజు గా ఏర్పాటు చేసుకోవడం స్పెషల్ పిల్లలతో తన పుట్టినరోజున గడిపిన తీరు చాలా ఆనందంగా ఉంది. ఈ దేశాన్ని ప్రపంచాన్ని మార్చడానికి, ఇవ్వడాన్ని విశ్వసించే ఇలాంటి వ్యక్తులు భారతదేశానికి చాలా మంది అవసరం. ఈ సన్మానాన్ని స్వీకరించడానికి అందరితో కలిసి వేడుకను జరువుకోవడానికి నాకు సంతోషం గా ఉంది అని తెలిపారు.సుచిర్ఇండియా చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ లయన్ డా.వై.కిరణ్ మాట్లాడుతూ, . ఈ సంవత్సరం కూడా, పద్మవిభూషణ్ మేరీ కోమ్ లాంటి గొప్ప వ్యక్తి ని మేము ఈ సంకల్ప్ కిరణ్ పురస్కారం తో సత్కరించటం చాలా సంతోషంగా ఉంది అని తెలిపారు.

# అరెకపూడి గాంధీకి మద్దతుగా కార్పొరేటర్ రాగం ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ

- భారీగా తరలి వచ్చిన బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు,కార్యకర్తలు,అభిమానులు
- గాంధీని భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చిన రాగం నాగేందర్ యాదవ్







శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బైక్ ర్యాలీ విజయవంతమయ్యింది. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి అరెకపూడి గాంధీ మద్దతుగా మంగళవారం భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీలో ఎమ్మెల్యే అభ్యర్థి అరెకపూడి గాంధీ, నియోజకవర్గం ఎన్నికల ఇంచార్జి న కంచర్ల చంద్ర శేఖర్ రెడ్డి పాల్గొన్నారు. బైక్ ర్యాలీని హుడా ట్రేడ్ సెంటర్ రామాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ప్రారంభమైన బైక్ ర్యాలీ.తారానగర్, లింగంపల్లి విలేజ్, లింగంపల్లి మెయిన్ రోడ్, పాపిరెడ్డి కాలనీ, రాజీవ్ గృహకల్ప, ఆదర్శనగర్ కాలనీ, నెహ్రూ నగర్, గోపినగర్, డోయన్స్ , సుదర్శన్ నగర్, మసీద్ బండ, ఇందిరానగర్, గచ్చిబౌలి విలేజ్, చిన్న అంజయ్య నగర్ అనంతరం జయభేరి వరకు కొనసాగింది. ఈ బైక్ ర్యాలీలో యువతి, యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గడిచిన నెల రోజుల నుండి పొద్దున లేచింది మొదలు ఇల్లిల్లూ తిరుగుతూ స్థానికులతో మమేకమవుతూ ప్రచారం నిర్వహించామని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, చేయబోయే పనులను వివరించి ఓట్లను అభ్యర్థించామని పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఈరోజు భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించామని అన్నారు. గత కొన్ని ఏళ్లలో తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధిలో నెంబర్ వన్ గా నిలిచిందని..అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించామని ప్రజల నుండి బీఆర్ఎస్ ప్రభుత్వం పై అద్భుతమైన స్పందన వస్తుందని రాబోయే ఎన్నికల్లో పార్టీని అధిక మెజారిటీతో గెలిపించుకొని కేసీఆర్ గారిని మూడోసారి ముఖ్యమంత్రిని చేయాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారని తెలిపారు. అలాగే ఎమ్మెల్యే అభ్యర్థి అరెకపూడి గాంధీ ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజల మద్దతు బీఆర్ఎస్ కేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, గౌరవ మాజీ కౌన్సిలర్లు, డివిజన్ గౌరవ సీనియర్ నాయకులు, రాష్ట్ర యువజన నాయకులు రాగం అనిరుధ్ యాదవ్, రాగం అభిషేక్ యాదవ్, వార్డ్ మెంబర్లు, బస్తీ కమిటీ అధ్యక్షులు, బస్తీ కమిటీ మెంబర్లు, బూత్ కమిటీ మెంబర్లు, మహిళా నాయకురాళ్లు, బీఆర్ఎస్ అభిమానులు, శ్రేణులు, శ్రేయోభిలాషులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# మా ఉజ్వల భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉంది.. అమ్మా, నాన్న ఓటేయండి!





నిజాంపేట్ మేజర్ న్యూస్ : మా ఉజ్వల భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉంది. మాకు ఉన్నత విద్యను అందించాలన్న, మంచి భవిష్యత్తు ఉండాలన్న పాలకులు మంచోళ్ళు ఉండాలి అలాంటివారిని ఎంచుకొని అమూల్యమైన ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులను కోరారు. నేటి బాలలే రేపు భావిభారత పౌరులు. ప్రజాస్వామ్య సౌధానికి వారే పునాదులు. వారికి ఓటు హక్కు లేకున్నా స్థానిక త్రివేణి స్కూల్ చింతల్ విద్యార్థులు పాఠశాలలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. తప్పకుండా ఓటేయాలని అమ్మానాన్నలకు ప్రత్యేకంగా గుర్తు చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. మంగళవారం స్థానిక త్రివేణి స్కూల్ చింతల్ లో జరిగిన ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ ఈవి సుబ్బారావు మాట్లాడుతూ ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశంలో ఎలక్షన్లలో ఓటు వేయటం, ప్రతి భారతదేశ పౌరుని హక్కు అని, విధిగా ఓటు హక్కు ప్రతి ఒక్కరి బాధ్యత అని, పాఠశాల విద్యార్థులుగా ప్రస్తుతం ఓటు హక్కు లేకపోయినా నాణ్యమైన విద్య అందాలన్న మంచి భవిష్యత్తు ఉండాలన్న, పాలకులు మంచి వాళ్ళై ఉండాలన్నారు. ఓటు వేయడంలో ఏమాత్రం అలసత్వం ప్రదర్శించకూడదని తల్లిదండ్రులను తప్పనిసరిగా ఓటు వేయమని గుర్తుచేయాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో సి ఆర్ ఓ వెంకట్రావు, కిడ్స్ ప్రిన్సిపల్ నళిని, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

# కమలానికి ఓటు వేసి గెలిపించండి : బిజెపి పార్టీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : నవంబర్ 30 వ తారీకున జరిగే ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ కమలం పువ్వు గుర్తు పై ఓటు వేసి ఘన విజయం అందించాలని కుత్బుల్లాపూర్ బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ ఓటర్లను విజ్ఞప్తి చేశారు. మంగళవారం కుత్బుల్లాపూర్ హమాలీ వర్కర్స్ యూనియన్ తో కుత్బుల్లాపూర్ బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ లో కార్మికుల కొరకు ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామామి అన్నారు. వారికి ఆరోగ్య భీమా కల్పించడమే కాకుండా, జీడిమెట్లలో ఉన్న ఈఎస్ఐ ఆసుపత్రిని అత్యాధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటేసి, తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు.

# పేద ప్రజల అభ్యున్నతి కోసం బిజెపిని గెలిపించండి కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : పేద ప్రజల అభ్యున్నతి కోసం బిజెపిని గెలిపించాలని కొంపల్లి విలేజ్ లో బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ ప్రచారం చేపట్టారు. ఈ నెల 30వ తేదీన జరిగే ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని ఓటర్లను కోరారు. తాను గెలిస్తే కొంపల్లి మున్సిపాలిటీలో నెలకొన్న రోడ్లు డ్రైనేజీలు వంటి అనేక సమస్యలను గెలిచిన 30 రోజుల్లో పరిష్కరిస్తానని అన్నారు. కొంపల్లి మున్సిపాలిటీలో పన్నులు తగ్గించేందుకు కృషి చేస్తానన్నారు. కేంద్ర ప్రభుత్వ నుండి ప్రత్యేక నిధులు తీసుకొచ్చి నియోజకవర్గంలోని మున్సిపాలిటీలను అభివృద్ధి చేస్తానన్నారు. నరేంద్రమోడీ ఆశీస్సులతో, పవన్ కళ్యాణ్ అండదండలతో కుత్బుల్లాపూర్ లో బీజేపీ గెలవడం ఖాయమని అన్నారు. కుత్బుల్లాపూర్ లో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు చోటులేదని అన్నారు. బీజేపీ గెలుపును ఎవరు అడ్డుకోలేరని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కౌన్సిలర్లు, రాజిరెడ్డి, జనార్ధన్ రెడ్డి, జీవన్ రెడ్డి ఉదయ్, సతీష్ సాగర్,శివాజీ రాజా శంకర్ నాయక్, రాజశేఖర్ రెడ్డి, శివ తదితరులు పాల్గొన్నారు.

# యోగాసన ఛాంపియన్ షిప్‌లో మొదటి స్థానం సాధించిన శ్రీనిధి విద్యార్థి




కొండాపూర్,మేజర్ న్యూస్ : హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల యోగ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ పదవ యోగాసన ఇంటర్ ఛాంపియన్ షిప్ లో కొండాపూర్ శ్రీనిధి గ్లోబల్ స్కూల్ విద్యార్థి టి.వేణు మొదటి స్థానం సాధించాడు. ఈ సందర్భంగా ఆ విద్యార్థిని చైర్మన్ నల్లపాటి వెంకటేశ్వర్ రావు, ప్రిన్సిపాల్ క్రాంతి, అడ్మిన్ భవాని, ఉపాధ్యాయులు అభినందించారు. సహచర విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు. ఇలానే ఆ విద్యార్థి మరిన్ని బహుమతులు గెలుపొందాలని ఆకాంక్షించారు. మిగిలిన విద్యార్థులకు వేణు ఆదర్శంగా నిలవాలని కోరుకున్నారు.

# తెలివైన, అనుభవజ్ఞులైన నిపుణులు ఎన్ఎంఐఎంఎస్ హైదరాబాదు వద్ద నిర్వహించబడిన నేషనల్ ఫార్మసీ వీక్ కాంక్లేవ్



హైదరాబాదు, మేజర్ న్యూస్: ఎస్వికేఎం వారి ఎన్ఎంఐఎంఎస్ స్కూల్ ఆఫ్ ఫార్మసీ అండ్ టెక్నాలజీ మేనేజ్మెంట్ (ఎస్పిటీఎం), జడ్చర్ల న నేషనల్ ఫార్మసీ వీక్ కాంక్లేవ్ ను నిర్వహించింది. ఈ సమావేశములో భారతదేశపు వైద్య పరిశ్రమ సంబంధిత వేడుకలు, ఫార్మాస్యూటిక పరిశ్రమ యొక్క భవిష్యత్తును ఊహిస్తూ ప్యానెల్ చర్చలు జరిగాయి. ఈ ప్రత్యేక ఫోరం ఫార్మాస్యూటికల్ పరిశ్రమ, విద్యాసంస్థలు, విద్యార్థుల నుండి నాయకులను ఒకచోట చేర్చి, అర్థవంతమైన చర్చలు, లోతైన అంతర్దృష్టులు, ఫార్మసీ, ఆరోగ్యసంరక్షణ సాంకేతికత కొరకు కోర్స్ ను రూపొందించడం వంటి వాటిల్లో పాల్గొనడం లక్ష్యంగా ఏర్పాటుచేయబడింది. ఈ వేడుకలో ఫార్మాస్యూటికల్ పరిశ్రమ నుండి చంద్రశేఖర్ కంది, అసోసియేట్ ప్రెసిడెంట్, ఆర్డి ఫార్ములేషన్స్, అరబిందో ఫార్మా లి కృష్ణ భావనాసి, వైస్ ప్రెసిడెంట్ హెడ్, ఫార్ములేషన్ ఆర్డి, నాట్కో ఫార్మా;. ప్రతీక్ దాని, అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్, డా. రెడ్డీస్ లాబొరేటరీస్;. పంకజ్ కుమార్ గర్గ్, కమర్షియల్ హెడ్–ఆప్టిమస్, డా రెడ్డీస్ లాబొరేటరీస్;. వివేకానందా మిశ్రా, వైస్ ప్రెసిడెంట్, స్ట్రాటజిక్ అలియన్సెస్ ఆఫ్ ఐహెచ్‌డబ్ల్యూ కౌన్సిల్,. మనీష్ మిశ్రా, సీనియర్ డైరెక్టర్, ఎంఆర్ఎన్ఏ స్ట్రాటజీ లీడ్, ఫైజర్ వంటి ప్రముఖులు, ఆతిథ్య సంస్థ నుండి డా. సిద్ధార్థ్ ఘోష్, డైరెక్టర్, ఎన్ఎంఐఎంఎస్ హైదరాబాద్ మరియు డా. అశ్విని దేశ్‌పాండే, అసోసియేట్ డీన్, ఎన్ఎంఐఎంఎస్ హైదరాబాద్ చాలామంది హాజరు అయ్యారు.

# కూకట్‌పల్లిలో భారీ ర్యాలీ

- పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బండి రమేష్, కూకట్‌పల్లి నియోజకవర్గ ఇంచార్జ్ డా. సత్యం శ్రీరంగం
- కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రంలో వస్తున్న ఆదరణ చూస్తుంటే బిఆర్ఎస్ ప్రభుత్వంపై వ్యతిరేకత స్పష్టంగా కనబడుతుంది - కూకట్‌పల్లి నియోజకవర్గ ఇంచార్జ్ డా. సత్యం శ్రీరంగం



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బండి రమేష్, కూకట్ పల్లి నియోజకవర్గ ఇంచార్జ్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం 1000 మందికి పైగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, యువకులు భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ బైక్ ర్యాలీ ఓల్డ్ బోయిన్ పల్లి నుంచి ప్రారంభమై బాలానగర్ మీదుగా కొనసాగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బండి రమేష్ మాట్లాడుతూ అహంకారాన్ని ఓడించి ఆత్మ గౌరవాన్ని గెలిపించాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నపుడు అన్ని రంగాలకు సమ ప్రాధాన్యత నిచ్చి అభివృాఎద్ధి చేసిందని గుర్తు చేసారు. నిరుద్యోగులను రోడ్డున పడేసిన చరిత్ర బిఆర్ఎస్ దేనని అన్నారు. భవిష్యత్ ను కాపాడే కాంగ్రెస్ కు మద్దతు ఇవ్వాలని అన్నారు. కూకట్ పల్లి ప్రజలందరూ ఏదైతే కోరుకుంటున్నారో ఆ ఆశలు నెరవేరబోతున్నాయని అన్నారు. కూకట్ పల్లి ప్రజల ఆశీర్వాదంతో కూకట్ పల్లిలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయబోతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి పుష్ప రెడ్డి, కంటెస్టెడ్ కార్పొరేటర్ దండుగుల యాదగిరి, పీసీసీ సెక్రటరీ గాలి బాలాజీ, బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్ యుఐ నాయకులు , కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఒక్క అవకాశం ఇవ్వండి ఉప్పల్ ప్రజలకు సేవ చేస్తా - బండారి లక్ష్మారెడ్డి

- విజయోత్సవ ర్యాలీని తలపించిన బండారి బైక్ ర్యాలీ
- ఉప్పల్ ప్రజలకు సేవ చేస్తూ నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తానని హామీ
- కేసీఆర్ ప్రభుత్వంపై పూర్తి విశ్వాసంతో ప్రజలు ఆశీర్వదిస్తారని ధీమా.

ఉప్పల్ మేజర్ న్యూస్ : ఉప్పల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి పొద్దున లేచింది మొదలు ఇల్లిల్లూ తిరుగుతూ స్థానికులతో మమేకమవుతూ ప్రచారం నిర్వహిస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృాఎద్ధి, చేయబోయే పనులను వివరించి ఓట్లను అభ్యర్థిస్తున్నారు. ఎన్నికల ఇంఛార్జి, రావుల శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారంలో భాగంగా 6 వేల బైక్ లతో భారీ ర్యాలీని నిర్వహించారు. ఓపెన్ టాప్ వాహనంలో ప్రజలకు అభివాదం చేస్తూ ర్యాలీలో ముందుకు సాగారు. ప్రచారానికి చివరిరోజు కావడంతో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఏఎస్ రావు నగర్ నుంచి మొదలైన ర్యాలీ ఈసిఐఎల్, కాప్రా, మీర్పేట్ హెచ్ బీ కాలనీ, మల్లాపూర్, నాచారం, హబ్సిగూడ, ఉప్పల్ వరకు సాగింది. ఈ భారీ బైక్ ర్యాలీ కార్యకర్తల్లో జోష్ నింపింది. ఉప్పల్ నియోజకవర్గం రహదారులన్నీ బీఆర్ఎస్ జెండాలతో గులాబీమయం అయ్యాయి, జై తెలంగాణ జై కేసీఆర్ కారు గుర్తుకు మన ఓటు నినాదాలతో హోరెత్తించారు. బీఆర్ఎస్ పార్టీ పాటలతో డిజె సౌండ్ లో పార్టీ శ్రేణులు అంతా కూడా డాన్సులతో సందడి చేశారు. అనంతరం లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఒక్క అవకాశం ఇవ్వండి ఉప్పల్ ప్రజలకు సేవ చేస్తా అని, పిలువు మేర దూరంలో ఉంటూ ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటూ నియోజకవర్గ అభివృాఎద్ధికి కృాఎషి చేస్తూ ఉప్పల్ ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉంటానని, ఈనెల 30వ తారీకు జరిగే ఎన్నికలలో ఈవీఎం మిషన్లో మూడో నెంబర్ లో ఉన్న కారు గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపించాలని కోరారు. గెలిచిన తర్వాత మీ అందరినీ కంటికి రెప్పల కాపాడుకుంటూ, కడుపులో పెట్టుకుని చూసుకుంటానని నియోజకవర్గంలోని ప్రతి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. పార్టీ శ్రేణులను ఉద్దేశించి లక్ష్మారెడ్డి మాట్లాడారు. టికెట్ అనౌన్స్మెంట్ అయినా రోజు నుండి 40 రోజులుగా పార్టీ శ్రేణులు విశ్రాంతి లేకుండా ప్రజల్లో తిరుగుతూ బీఆర్ఎస్ మేనిఫెస్టో ప్రజల్లోకి తీసుకెళ్తూ ప్రేమ పూర్వకంగా ప్రతి ఓటరును కలుస్తూ కష్టపడుతున్న వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. మరో మూడు రోజులు అదే స్ఫూర్తితో పోలింగ్ రోజు చివరి ఓటు కూడా పడేంతవరకు



పార్టీ శ్రేణులంతా కూడా బీఆర్ఎస్ సైనికులై గులాబీ దళం గుబాళింపు ఉప్పల్ నియోజకవర్గం అంతా వ్యాపించే విధంగా ప్రతి ఒక్కరు పని చేయాలని కోరారు. పోలీసుల సూచనలు పాటిస్తూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పూర్తి సమన్వయంతో బైక్ ర్యాలీని నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీలో ఎంబిసి మాజీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, కార్పొరేటర్లు జేరిపోతుల ప్రభుదాస్, బొంతు శ్రీదేవి యాదవ్, శాంతి సాయి జెన్ శేఖర్, పన్నాల దేవేందర్ రెడ్డి మాజీ కార్పొరేటర్లు గుండారవు శ్రీనివాస్ రెడ్డి, పజ్జురి పావని మణిపాల్ రెడ్డి, గొల్లూరి అంజయ్య డివిజన్ అధ్యక్షులు, సెక్రటరీలు, పెద్ద ఎత్తున బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, అభిమానులు పాల్గొన్నారు.

## గచ్చిబౌలి మధురానగర్‌లో కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ఇంటింటి ప్రచారం

గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీజేపీ అభ్యర్థి రవికుమార్ యాదవ్ కు మద్దతుగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి డివిజన్ పరిధిలోని మధుర నగర్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తున్నదని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ పాదయాత్రలో బిజెపి కి మద్దతుగా కమలం పువ్వు గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని కోరారు.నియోజకవర్గ పరిధిలోని పలు డివిజన్లలో బిజెపి కి వస్తున్న ప్రజాదరణ బట్టే తమ విజయం ఖాయమని అన్నారు. దగాకూరు కబ్జాకోరు దగుల్బాజీ రాజకీయాలు చేసే ఇతర పార్టీ అభ్యర్థులకు చరమగీతం పాడి కమలం గుర్తుపై ఓటు వేసి తనకు ఘన విజయం సాధించే దిశగా కృాఎషి చేయాలని పిలుపునిచ్చారు. సంక్షేమ పథకాలన్నీ అర్హుల గడపగడపకు చేరాలంటే రాష్ట్రంలో బిజెపి అధికార పట్టా పగ్గాలు చేపట్టాల్సిందేనని స్పష్టం చేశారు. నరేంద్ర మోడీ అండతో డబుల్ బెడ్ రూమ్ కట్టిస్తాము,రేషన్ కార్డులు



అందిస్తాము, రూపాయి ఖర్చు లేకుండా ఇంగ్లీష్ మీడియం విద్య,పూర్తిస్థాయిలో ఉచితవైద్యం అందిస్తాము అన్ని అన్నారు. ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ పరిధి లోనీ రాష్ట్ర, జిల్లా, సీనియర్ నాయకులు,డివిజన్ నాయకులు,కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు, అభిమానిలు,కాలనీ వాసులు స్థానిక నేతలు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ధ్యేయం... ఎల్బీనగర్ సమగ్రాభివృద్ధే లక్ష్యం

- అందుబాటులో ఉంటా - అందరి వాడిని ఆదరించండి
- కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించండి
- కమ్మ ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃకమ్మ సామాజిక వర్గం ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని శ్రీపురం కాలనీ ఎస్‌ఎం కాన్ఫరెన్స్ హాల్‌లో గడ్డిఅన్నారం మార్కెట కమిటి మాజీ డైరెక్టర్ అనిల్‌చౌదరి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో బారస పార్టీ ఎల్బీనగర్ అభ్యర్థి దేవిరెడ్డి సుదీర్‌రెడ్డి, ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్‌లు ముఖ్య అతిదులుగా పాల్గొన్నారు. కమ్మ సంఘం వారితో ఉన్న అనుబంధాన్ని ఈ సందర్భంగా రామ్మోహన్‌గౌడ్ గుర్తు చేశారు. అనంతరం దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ కమ్మ వారిని ఓటు అభ్యర్ధించే అర్హత వందకు వంద శాతం తనకే ఉందన్నారు. తనకు రాజకీయ పునర్జన్మ ఇచ్చింది చంద్రబాబు అన్న విషయం కేవలం ఎన్నికల కోసం మాత్రమే కాదు గతంలో జరిగిన మన ఆత్మీయ సమ్మేళనంలో తెలియజేసిన విషయం గుర్తు చేశారు. ఎన్నో సంవత్సరాలుగా ఒక లాండ్ మార్క్‌గా ఉన్న వనస్థలిపురం పనామా చౌరస్తాను ఎన్.టి.ఆర్ చౌరస్తాగా మార్చి చరిత్రలో నిలిచి పోయే ఒక చరిత్ర ఘట్టంను ఆవిష్కరించడంలో తన పాత్రను గుర్తుచేశారు. ఎల్బీనగర్ పరిదిలో ఉన్న కమ్మ సామాజిక వర్గం మిత్రులు ఏ వేళలో అయినా ఎవరికి ఎటువంటి ఇబ్బంది వచ్చినా తక్షణమే స్పందించి వెంటనే ముందుండి సహాయం చేశానని తెలిపారు. రేవంత్‌రెడ్డి తెలుగుదేశం పార్టీని నిండా ముంచి కాంగ్రెస్‌లోకి వెళ్లడం జరిగిందని గుర్తు చేశారు. ఎల్బీనగర్ నియోజకవర్గం ప్రజల బాధలు, కష్టాలు ఏనాడు పట్టించుకోలేదని తెలిపారు. సీమాంధ్ర వాసులకు మేము ఎల్లపుడు అండగా ఉంటామని తెలిపారు. గతంలో చంద్రబాబు నాయుడు అరెస్టు విషయంలో పలువురు ఆందోళనలు చేపట్టారని, వారిని అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించిన సమయంలో స్వయంగా నేనే పోలీస్‌స్టేషన్ వెళ్లి వారిని విడిపించిన విషయాన్ని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఈ సందర్భంగా కమ్మ సామాజిక వర్గానికి ఆత్మీయంగా ఉన్న తనకు మద్దతు పలికి ఆశీర్వదించి మరొక్క సారి అసెంబ్లీకి పంపి ఎల్బీనగర్ అభివృద్ధిని కొనసాగించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో కోవి కొండల్‌రావు, సాంబయ్య, కొమ్మి హరిబాబు, జగన్‌మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం : కొలన్ శ్రీనివాస్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కాంగ్రెస్ మేనిఫెస్టో 6 గ్యారంటీ పథకాలతో, ఎమ్మెల్యే జాబుకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డి అప్లికేషన్ పెట్టుకుని, మీ ముందుకు వస్తున్నారని, ఆయనకు ఒక అవకాశం ఇవ్వండి, నియోజకవర్గ అభివృాఎద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తారని, సమగ్ర అభివృాఎద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమని రుజువు చేస్తామని సీనియర్ నాయకుడు కొలన్ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డికి మద్దతుగా సీనియర్ నాయకుడు కొలన్ శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ గెలువు కొరకు ప్రతిరోజు పాదయాత్ర చేస్తున్నారు.ప్రచారం ఆఖరి దిశకి చేరుకుంది కనుక సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మొత్తం సుడిగాలి పర్యటన చేశారు. ఈ పర్యటనలో రాజీవ్ గృాఎహకల్ప కాలనీలో ఆటో ర్యాలీ ఏర్పాటు చేశారు. ఆ ర్యాలీలో ఆయన ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేశారు. సీనియర్ నాయకులు నిజాంపేట్ లో ఉన్న ప్రతి కాలనీ ప్రతి వీధి ప్రతి అపార్ట్మెంట్ ప్రతి ఇంటికి పర్యటన చేస్తూ కాంగ్రెస్ ఇచ్చే ఆరు హామీల గురించి వివరంగా తెలియజేసి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. నిజాంపేట్ లో ఉన్న నియోజకవర్గ వాసులందరూ కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలిచి అత్యంత భారీ మెజారిటీతో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తామని న్యాయమైన పాలనలో జీవిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, టిడిపి సోదరులు, కేవీఎస్ఆర్ సైన్యం భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# 2023 అలర్జీ ఇమ్యూనోథెరపీ వర్క్ షాప్

## పాల్గొననున్న ప్రపంచ ప్రఖ్యాత అలర్జీ స్పెషలిస్టులు



హైదరాబాద్, మేజర్ న్యూస్; హైదరాబాదులో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న నాప్ కాన్ 2023 ఎలర్జీ ఇమ్యూనోలోజి వర్కుషాప్ లో పాల్గొని తద్వారా అందించబడే విజ్ఞాన ప్రయాణంలో పాల్గొనవచ్చు. దేశ విదేశాల నుండి వచ్చే అలర్జీ, ఇమ్యూనాలజీ సంబంధిత అంశాలపై నిర్వహించబడే ఈ వర్క్ షాప్ లో పలు కీలక అంశాలపై చర్చ జరుగనుంది. గురువారం 30 నవంబర్ నాడు ఉదయం 9 గంటల నుండి సాయంత్ర 6.30 వరకూ నిర్వహించబడే ఈ వర్క్ షాపును ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్, అమీర్ పేటలో నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ప్రపంచం నలుమూలల నుండి వర్క్ షాపుకు హాజరయ్యే నిపుణులతో చర్చించడానికి మీడియాకు ఆహ్వానం ఉంది. అలర్జీ స్కిన్ ప్రిక్ టెస్ట్ చేయడం పై ప్రత్యక్ష ప్రదర్శన ఈ వర్క్ షావులో వైద్యులకు చూపించబడుతుంది. అంతే గాకుండా ప్రాక్టీసు చేస్తున్న వైద్యులు మరియు వైద్య విద్యను అందించే అధ్యాపకుల మధ్య ప్రత్యేక సెషన్ ఏర్పాటు చేయబడింది. నేషనల్ పల్మనాలజీ కాంగ్రెస్ (నాప్ కాన్) అలర్జీ ఫ్రీ ఇండియా వారు సంయుక్తంగా నిర్వహించబడుతున్న ఈ వర్క్ షావు ప్రధానంగా అశ్విని అలర్జీ కేంద్రం వారి పరిశోధన, అవగాహన విభాగం తో పాటూ ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ వారు ముఖ్య పాత్ర పోషిస్తున్నారు. ప్రపంచ ప్రఖ్యాత అలర్జీ నిపుణులైన డా. పి కె వేదాంతం, డా. రాజ్ కుమార్, గిరోగియో వాల్టర్ కనోనికా, డా. పాల్ వైటేకర్, డా. వినయ్ మెహతా లతో పాటూ డా. కిరణ్ వి గాడ్సే, డా. సుబ్రమణియన్ నటరాజన్, డా. పూనమ్ సుబ్రమణియన్, డా. వ్యాకరణం నాగేశ్వర్ లు ఈ వర్క్ షావులో పాల్గొంటున్న పేరు గడించిన నిపుణులు. వీరందరూ గత నాలుగు దశాబ్దాలుగా 29000 వేల కేసులకు చికిత్స అందించే సమయంలో గడించిన తమ అనుభవాలను పంచుకోనున్నారు. అంతే గాకుండా వందలాది బయోలాజికల్స్ ను చికిత్సలో ఎలా ఉపయోగించవచ్చో చర్చించనున్నారు.

# ఇష్..అంతా గప్ చుప్

- మూగబోయిన మైకులు
- ఎల్బీనగర్‌లో ముగిసిన ప్రచారం
- చాటుమాటుగా ప్రలోభాలకు తెరలేపిన ప్రధాన పార్టీలు
- అమలులోకి 144 సెక్షన్



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :శాసనసభ ఎన్నికల పోలింగ్ ప్రక్రియకు మరో రోజు సమయం ఉండడంతో ఎన్నికల కమిషన్ నియమావళిని అనుసరిస్తూ ఎల్బీనగర్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్ లలో ప్రచార కార్యక్రమాలు నిషేదం అమలులోకి వచ్చింది. మంగళవారం సాయంత్రం 5:00 గంటల నుండి ప్రచార కార్యక్రమాలపై నిషేధం అమలులోకి రావడంతో నిషబ్ద వాతావరణం నెలకొన్నది. ఎన్నికలు ముగిసే వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందని అధికారులు తెలిపారు. 48 గంటల నిశబ్ద కాలం ధ్యాఎష్ట్యా ఎలాంటి ప్రచారం చేపట్టవద్దని స్పష్టం చేశారు. దీంతో మంగళవారం సాయంత్రం లోపే ప్రధాన పార్టీల అభ్యర్థులు ప్రచారాన్ని ముగించారు. నిన్న మొన్నటి వరకు పెద్ద ఎత్తున మైకులు సంచార వాహనాల ప్రచారాలతో మారుమోగిన గ్రామాలన్నీ నిశ్శబ్ద వాతావరణంలోకి మారిపోయాయి. 144 సెక్షన్ అమల్లోకి రావడంతో పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు.

ప్రలోభాలకు తెరలేపిన ప్రధాన పార్టీలు

ఎన్నికల ప్రచారానికి గడువు ముగియడంతో ప్రధాన పార్టీలు ప్రలోభాలకు తెరలేపాయి. ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు తాయిలాల పంపిణీకి సిద్ధమయ్యాయి. గుట్టు చప్పుడు కాకుండా తమ అనుచరులతో ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికే ప్రణాళికల సిద్ధం చేసుకుని ప్రచారం ముగిసిన వెంటనే తాయిలాలను ముట్ట జెప్పేందుకు సిద్ధమయ్యారు. ఎన్నికల పోలింగ్ సమయం దగ్గర పడుతుండడంతో అభ్యర్థుల్లో టెన్షన్ వాతావరణం నెలకొంది.

# బీసీ సీఎంను ప్రకటించిన బిజెపి నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

**-ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా బిసినే సీఎం చేయాలి -బీసీ సీఎం సాధన సమితి అధ్యక్షులు గాలి వినోద్ కుమార్ డిమాండ్**

హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ : బీసీలంతా రాజకీయ పార్టీలకు అతీతంగా బీసీ అభ్యర్థులను గెలిపించాలనీ బీసీ ముఖ్యమంత్రి సాధన సమితి చైర్మన్ గాలి వినోద్ కుమార్, అఖిల భారత న్యాయవాదుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఓం ప్రకాష్ యాదవ్, లాయర్స్ పోరం ఫర్ సోషల్ జస్టిస్ అధ్యక్షులు నాగుల శ్రీనివాస్ యాదవ్ లు పిలుపునిచ్చారు. బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ... రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలోకి వచ్చిన బీసీని సీఎం చేయాలనీ డిమాండ్ చేశారు. లేని పక్షంలో 2024లో జరగబోయే ఎన్నికల్లో ఆ పార్టీనీ భూస్థాపితం చేస్తామని హెచ్చరించారు. బీసీలంతా ఏకమై పార్టీలకు అతీతంగా బీసీ అభ్యర్థులకు ఓట్లేసి గెలిపించి ,బీసీల సమైక్యతను చాటాలని పిలుపునిచ్చారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు గడిచిన నేటికి ఇప్పటివరకు తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల్లో బీసీలు ముఖ్యమంత్రి కాలేకపోయారని, తెలుగు రాష్ట్రాల్లోని బీసీలంతా సంఘటితం కాక పోవడం వల్లే జనాభాలో 5 శాతం కూడా లేని రెడ్లు, వెలమలు ముఖ్యమంత్రి పదవులను అనుభవిస్తున్నారని అన్నారు. బిసి సీఎంను ప్రకటించిన బిజెపి పార్టీ నిర్ణయాన్ని తాము స్వాగతిస్తున్నామన్నారు.మూడు సంవత్సరాలుగా తెలంగాణలోని 119 నియోజకవర్గాల్లో అధ్యయనం చేశామని, తెలంగాణలో ఉన్న 52% బీసీలు ఉన్నారనీ ఇప్పటివరకు బీసీలను సీఎం కానివ్వడం లేదన్నారు. బీసీలు వారి ఓట్లు బీసీ అభ్యర్థులకు వేయడం లేదనీ అందువల్లే బీసీలు రాజకీయంగా వెనుకబడి ఉన్నారని అన్నారు.ప్రజాస్వామ్యం అంటే మెజార్టీ ప్రజలు పరిపాలించడమని, మన రాష్ట్రాల్లో అందుకు విరుద్ధంగా పరిపాలన కొనసాగుతుందన్నారు.తెలంగాణ రాష్ట్రానికి బీసీలు సీఎంగా అర్హులు కారా అని



వారు ప్రశ్నించారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు బీసీ సీఎంను ఎందుకు ప్రకటించలేదనీ. బీసీలు ఓట్లు వేయకపోతే మీ పార్టీలు ఎలా అధికారంలోకి వస్తాయని ప్రశ్నించారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఇప్పటికైనా బీసీ అభ్యర్థిని సీఎంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. బీసీ అభ్యర్థులను గెలిపించాలని మేధావులు, బీసీ యువతను కోరారు.మొదట బీసీలకు అవకాశం ఇస్తే , అనంతరం దళితులకు అవకాశాలు వస్తాయన్నారు. ఒక బీసీ ముఖ్యమంత్రిగా పాలన చేస్తే బీసీల ఆత్మగౌరవం పెరుగుతుందన్నారు. బీసీలు చైతన్యం కావాలనీ, పూలే, అంబేద్కర్ భావజాలాన్ని తీసుకురావడం కోసమే ఈ నిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అఖిలభారత న్యాయవాదుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి రవి కార్యదర్శి సుదర్శన్ నేత సుప్రీంకోర్టు న్యాయవాది సురేందర్ , న్యాయవాదులు వినోద్ కుమార్ , హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# కార్వాన్‌లో బైక్ ర్యాలీలో పాల్గొన్న కార్వాన్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మిత్ర కృష్ణ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃఅసెంబ్లీ ఏన్నికల ప్రచారం ముగింపును పురస్కరించుకుని మంగళవారం కార్వాన్ బి.ఆర్.ఎస్. ఏమ్మెల్యే అభ్యర్థి మిత్ర కృష్ణ ఆధ్వర్యంలో కార్వాన్ నియోజకవర్గం అంతటా భారీ బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా మిత్ర కృష్ణ ర్యాలీని ఉద్దేశించి మాట్లాడుతూ సి.ఎం. కె.సి.ఆర్. పథకాలకు స్థానిక ప్రజలు తమ పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారని,మూడోసారికూడ రాష్ట్ర ముఖ్యమంత్రి కె.సి.ఆర్.యే తిరిగి పదవీ బాధ్యతలు స్వీకరిస్తారని,ఆయన హాయంలోనే తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అభివృద్ధిపథంలోకి దూసుకుపోతుందన్నారు. కార్వాన్ నియోజకవర్గంలో బి.ఆర్.ఎస్. పార్టీకి తిరుగులేదని, తమ పార్టీ గుర్తు అయిన కారు గుర్తుకే తమ విలువైన ఓటువేసి తనను గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు,కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# నాశ్వాస, ధ్యాస ఎల్బీనగర్

**-అందుబాటులో ఉంటా ఆదరించండి**

**-కాంగ్రెస్‌తోనే ఎల్బీనగర్ సమగ్రాభివృద్ది**

**-ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మధు యాష్కి గౌడ్**



వనస్థలిపురం,మేజర్ న్యూస్ఃఎల్బీనగర్ నియోజకవర్గం ప్రజలకు ఎం.ఎల్.ఎ జాబుకు దరఖాస్తు పెట్టుకున్నాను ఎల్బీనగర్ సమగ్రాభివృద్ధి కాంగెస్‌తోనే సాధ్యం అవుతుందని హయత్‌నగర్ వాసిని అయిన నేను విదేశాల్లో ఉండి తిరిగి భారత దేశం వచ్చాక ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీలో చేరి పార్టీ ఆదేశాల మేరకు నిజామాబాద్ వెళ్లడం జరిగిందని నిజామాబాద్ అభివృద్ధి చేశానని ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మధు యాష్కి గౌడ్ పేర్కొన్నారు. 2014లో కాంగ్రెస్ పార్టీ ఓడిపోయినపుడు కష్ట కాలంలో ఉన్న పార్టీని వీడకుండా పార్టీ బలపరచడం జరిగిందన్నారు. ఈ ప్రాంత ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిని రెండు సార్లు ఎన్నుకుంటె ఈ వెన్ను పోటు దారుడు రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడా లేని విధంగా అత్యంత అవినీతికి పాల్పడి సొంత పార్టీ నేతలపైనే దాడులు కబ్జాలు చేయడం జరిగిందన్నారు. ఈ నియోజకవర్గంలో ప్రజలు రెండు సార్లు బీఆర్ఎస్‌ను వ్యతిరేకిం చిందన్నారు. మంగళవారం వనస్థలిపురంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మధుయాష్కి మాట్లాడుతూ గతంలో ఆర్. కృష్ణయ్య హాయంలో ఎల్బీనగర్ అభివృద్ధి చె ందిందన్నారు. బిఎన్‌రెడ్డినగర్ రిజిస్ట్రేషన్ సమస్యల అలాటే ఉందని అధికారంలోకి రాబోయే కాంగ్రెస్ పార్టీలో కీలక పదవిలో ఉంటానని ప్రతి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని యాష్కి హామీ ఇచ్చారు. స్కిల్ సెట్ ట్రైనింగ్ ఇప్పించి మధు యాష్కి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుద్యోగులకు అవకాశాలు కల్పిస్తానని యాష్కి హామీ ఇచ్చారు. ఎల్బీనగర్ సమగ్రాభివృద్ధి కోసం, అవినీతి రహిత పాలన కోసం హస్తం గుర్తుకు ఓటేసి గెలిపించాలని ఈ సందర్భంగా మధు యాష్కి గౌడ్ ఎల్బీనగర్ ప్రజలను కోరారు. ఈ సమావేశంలో సిపిఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధికారప్రతినిధి సామ రామ్మోహన్‌రెడ్డి, నాయకులు జక్కిడి ప్రభాకర్‌రెడ్డి, వజీర్‌ప్రకాష్‌గౌడ్, వెదిరె యోగేశ్వర్‌రెడ్డి, తెలంగాణ జన సమితి నాయకులు పల్లె వినయ్‌కుమార్, మాల మహా నాడుజాతీయ నాయకులు చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.



ప్రధానమంత్రి నరేంద్రమోడీ హైదరాబాద్ పర్యటనలో భాగంగా పాల్గొన్న కోటి దీపోత్సవం కార్యక్రమం లో స్వాగతం పలుకుతున్న బీజేపీ సెంట్రల్ హైదరాబాద్ జిల్లా అధికారప్రతినిధి కోలన్ సత్యనారాయణ. జూబ్లీహిల్స్/ మేజర్ న్యూస్

# కేసీఆర్ కంఠంలో ప్రాణం ఉన్నంత వరకు రైతుబంధు ఆగదు

**-కేసీఆర్ స్వదస్తూరితో రైతుబంధు భరోసా -కౌలు రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ**

**-చిల్లర ఆలోచన చేస్తున్న రాబందు రెడ్డి -రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు తథ్యం**

**-కాంగ్రెస్ పార్టీకి కర్రు కాల్చి వాత పెట్టకు తప్పదు -బిఆర్ఎస్ సీనియర్ నేత డా దాసోజు శ్రవణ్**



హైదరాబాద్, మేజర్ న్యూస్:దేశంలో ఎక్కడా లేని విధంగా రైతుబంధు, రైతురుణమాఫీ, రైతు భీమా, గిట్టుబాటు ధరలు, పుష్కలంగా సాగునీరు, 24 గంటల ఉచిత కరెంట్, కల్తీ లేని విత్తలు, రైతు వేదికలు.. ఇలా అద్భుతమై రీతిలో రైతులకు అండగా ఉంటూ వారి జీవితంలో వెలుగులని నింపి వ్యవసాయాన్ని పండగలా మార్చిన ఏకైక నాయకుడు తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ అని టిఆర్ఎస్ సీనియర్ నాయకులు దాసోజు శ్రావణ్ అన్నారు. రైతు జీవితాలు బాగుపడుతుంటే చూసి ఓర్వలేని రాబందు రెడ్డిగా మారిన రెటెంత రెడ్డి, కాంగ్రెస్ పార్టీ, బిజేపీతో కుమ్మక్కై ఎన్నికల కమీషన్ పై ఒత్తిడి తెచ్చి సజావుగా అమలవుతున్న రైతు బంధుని నిలిపివేసి రైతునోటి దగ్గర ముద్దని లాక్కుకొని పోయిన దుర్మర్గామైన కుట్ర చేసిండని తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ మొత్తానికే రైతుల పాలిట శాపంగా మారినట్లుకనిపిస్తోంది. 24 గంటల కరెంట్ ఇస్తున్న కేసీఆర్ ని కాదని 3 గంటలు కరెంట్ చాలని రైతుల జీవితాలని, వ్యవసాయాన్ని మళ్ళీ కాంగ్రెస్ పార్టీ అయోమయం నెట్టేసే ప్రయత్నం చేస్తోందని ఆయన అన్నారు. రైతుబంధు సాయాన్ని నిలిపివేసే కుట్ర చేసిన కాంగ్రెస్ మొత్తానికే రైతుబంధు పథకానికి ఎసరుపెట్టె కుట్ర చేస్తోంది. ప్రతి ఎకరాకు పదిహేను వేలు ఇస్తామని కాంగ్రెస్ మానిఫెస్టోలో వుంది. భూయజమానికి ఇస్తామని చెబుతున్నారు కౌలు రైతుకు కూడా ఇస్తామని చెబుతున్నారు.. అలా ఎలా ఇస్తారు అంటే ? ఒకసారి ఇస్తామని,ఇంకోసారి ఒకరికి ఇస్తే ఇంకొకరికి ఇవ్వమని అంటున్నారు. చాట్లో తవుడు పోసి కుక్కలకి పంచాయితీ పెట్టినట్లు .. ఇవాళ భూయజమానులకు, కౌలు రైతులకు పంచాయితీ పెట్టి తద్వారా కొట్లాడుతున్నారు కాబట్టి పూర్తిగా రైతుబంధునే బంద్ నే చేయాలనే కుట్రతో ఫ్యూడల్ మనస్తత్వంతో రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారన్నారు. కేసీఆర్ రైతు బాంధవుడు. ప్రస్తుతం రైతుల్లో నెలకొన్న అభద్రతని తొలగించాలని రైతుబంధు భోరోసా పత్రాన్ని విడుదల చేశారు. కేసీఆర్ మాటగా చెబుతున్నా.. 'కేసీఆర్ కంఠంలో ప్రాణం ఉన్నంత వరకు రైతుబంధు ఆగదని తెలిపారు.రైతుబంధు పథకాన్ని ఆపాలని కుట్ర చేస్తున్న కాంగ్రెస్, రేవంత్ రెడ్డికి కర్రుకాల్చివాత పెట్టాలని, దేశంలో ఎక్కడా లేని విధంగా రైతుబంధు, రైతురుణమాఫీ, రైతు భీమా, గిట్టుబాటు ధరలు, పుష్కలంగా సాగునీరు, 24 గంటల ఉచిత కరెంట్, కల్తీ లేని విత్తలు, రైతు వేదికలు.. ఇలా అద్భుతమై రీతిలో రైతులకు అండగా ఉంటూ వారి జీవితంలో వెలుగులని నింపి వ్యవసాయాన్ని పండగలా మార్చిన ఏకైక నాయకుడు తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్. రైతు జీవితాలు బాగుపడుతుంటే చూసి ఓర్వలేని రాబందు రెడ్డిగా మారిన రెటెంత రెడ్డి, కాంగ్రెస్ పార్టీ, బిజేపీతో కుమ్మక్కై ఎన్నికల కమీషన్ పై ఒత్తిడి తెచ్చి సజావుగా అమలవుతున్న రైతు బంధుని నిలిపివేసి రైతునోటి దగ్గర ముద్దని లాక్కుకొని పోయిన దుర్మర్గామైన కుట్ర చేసిండు. కాంగ్రెస్, రేవంత్ రెడ్డి ఎన్ని కుట్రలు చేసిన 'కేసీఆర్ కంఠంలో ప్రాణం ఉన్నంత వరకు రైతుబంధు ఆగదు' అని స్పష్టం చేశారు. ఈ మేరకు మీడియా సమవేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ మొత్తానికే రైతుల పాలిట శాపంగా మారినట్లుకనిపిస్తోంది. 24 గంటల కరెంట్ ఇస్తున్న కేసీఆర్ ని కాదని 3 గంటలు కరెంట్ చాలని రైతుల జీవితాలని, వ్యవసాయాన్ని మళ్ళీ అయోమయంలోకి నెట్టేసే ప్రయత్నం చేస్తోంది కాంగ్రెస్ అని అన్నారు. మరోవైపు రైతుబంధు సాయాన్ని నిలిపివేసే కుట్ర చేసిన కాంగ్రెస్ మొత్తానికే రైతుబంధు పథకానికి ఎసరుపెట్టె కుట్ర చేస్తోంది. ప్రతి ఎకరాకు పదిహేను వేలు ఇస్తామని కాంగ్రెస్ మానిఫెస్టోలో వుంది. భూయజమానికి ఇస్తామని చెబుతున్నారు కౌలు రైతుకు కూడా ఇస్తామని చెబుతున్నారు.. అలా ఎలా ఇస్తారు అంటే ? ఒకసారి ఇస్తామని చెబుతున్నారు.. ఇంకోసారి ఒకరికి ఇస్తే ఇంకొకరికి ఇవ్వమని చెబుతున్నారు. చాట్లో తవుడు పోసి కుక్కలకి పంచాయితీ పెట్టినట్లు ఇవాళ భూయజమానులకు, కౌలు రైతులకు పంచాయితీ పెట్టి తద్వారా కొట్లాడుతున్నారు కాబట్టి పూర్తిగా రైతుబంధునే బంద్ నే చేయాలనే కుట్రతో ఫ్యూడల్ మనస్తత్వంతో రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారు" అని పేర్కొన్నారు. ఎన్నికల కమీషన్ తీసుకున్న నిర్ణయం వలన, కాంగ్రెస్ పార్టీ చేసిన దుర్మార్గం వలన రైతులు భయందోళన కు గురౌతున్న పరిస్థితి నెలకొంది. కేసీఆర్ గారిది రైతులది పేగు బంధం. ఆయన స్వతహాగా రైతు. రైతుబంధు, రైతురుణమాఫీ,, రైతు భీమా, గిట్టుబాటు ధరలు, పుష్కలంగా సాగునీరు, 24 గంటల ఉచిత కరెంట్, కల్తీ లేని విత్తలు, రైతు వేదికలు ఇలా ఎన్నో అద్భుతమైన కార్యక్రమాలతో రైతుల జీవితాల్లో వెలుగు నింపారు కేసీఆర్. ఓ మూడు రోజులు రైతుబంధుని నిలిపివేస్తే రైతులకు కేసీఆర్ పై కోపం వస్తుంది తద్వారా తాము లబ్ది పొందవచ్చనే ఓ చిల్లర ఆలోచన చేసిండు రాబందు రెడ్డి. అయితే కేసీఆర్ రైతు భాంధవుడు. ప్రస్తుతం రైతుల్లో నెలకొన్న అభద్రతని తొలగించాలని రైతుబంధు భోరోసా పత్రాన్ని విడుదల చేశారు. కేసీఆర్ మాటగా చెబుతున్నా.. 'కేసీఆర్ కంఠంలో ప్రాణం ఉన్నంత వరకు రైతుబంధు ఆగదు' అని కేసీఆర్ గారు స్వదస్తూరితో సంతకం పెట్టి రైతుబంధు భరోసా పత్రం నా ద్వారా రైతులకు చేర్చమని ఆదేశం ఇచ్చారు" అని పేర్కొన్నారు. కేసీఆర్ కంఠంలో ప్రాణం ఉన్నంత రైతుబంధు ఆగదు. 24 గంటల ఉచిత కరెంట్ ఆగదు. రైతురుణమాఫీ, రైతు భీమా, గిట్టుబాటు ధరలు, పుష్కలంగా సాగునీరు, కల్తీ లేని విత్తలు, రైతు వేదికలు ఇలాంటి అద్భుతమైన పథకాలతో వ్యవసాయాన్ని మరింత పండగగా మార్చడానికి కేసీఆర్ గారు సిద్ధంగా వున్నారు. కేసీఆర్ పెద్ద మెజార్టీతో గెలిపించాలి. రైతుబంధు పథకాన్ని ఆపాలని కుట్ర చేస్తున్న కాంగ్రెస్, రేవంత్ రెడ్డికి కర్రుకాల్చివాత పెట్టాలని దాసోజు శ్రావణ్ కోరారు.

## బీఆర్ఎస్ దుర్మార్గ పాలనను గద్దె దింపుదాం

**జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మారెడ్డి**





హయత్నగర్, మేజర్న్యూస్: బీఆర్ఎస్దుర్మార్గ పాలనను గద్దె దింపుదామని జీహెచ్ఎంసీ డిఫ్యూటీ ఫ్లోర్లీడర్కొప్పుల నర్సింహ్మారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం ఎల్బీనగర్బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డిని గెలిపించాలంటూ మన్సూరాబాద్ డివిజన్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొప్పుల నేతృాఎత్వంలో డివిజన్లో భారీ బైక్ర్యాలీ నిర్వహించారు. వాడ వాడలా డివిజన్లో ప్రతి బస్తీలో ర్యాలీగా తిరుగుకుంటూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డిని బారీ మెజారిటీతో గెలిపించాలని వివిధ కాలనీ వాసులను కోరారు. స్వచ్ఛమైన పాలన కోసం ఒక్కసారి బీజేపీకి అవకాశం ఇవ్వాలని కోరారు. బైక్ ర్యాలీ హయత్ నగర్ కొలను శివారెడ్డి నగర్ కాలనీ నుంచి మొదలుకొని మన్సురాబాద్ మల్లికార్జున్ నగర్ కాలనీలో నుంచి మన్సూరాబాద్ బీజేపీ ఆఫీస్ వద్ద ముగించారు. ఈ కార్యక్రమంలో ఆయా కాలనీ వాసులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీకి ఓటు వేద్దాం

**-కుటుంబ పాలనను బొంద పెడదాం : కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి**



హయత్ నగర్, మేజర్ న్యూస్: రేపు జరిగే ఎమ్మెల్యే ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేసి కుటుంబ పాలనను బొందపెడదామని హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం ఎల్బీనగర్ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి సామ రంగారెడ్డి గెలుపు కోసం కార్పొరేటర్నవ జీవన్ రెడ్డి బైక్ర్యాలీ నిర్వహించారు. వందల సంఖ్యలో బైకులతో డివిజన్ లోని కాలనీల్లో తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నవజీవన్రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో నిజాం నిరంకుశ కుటుంబ పాలన పోవాలంటే బీజేపీ అభ్యర్థి రంగా రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా 2400 మందిని బైండోవర్ చేశాం-నగర పోలీస్ కమిషనర్ సందీప్ శాండిల్య



సిటీ బ్యూరో,మేజర్ న్యూస్ః అసెంబ్లీ ఏన్నికలను పురస్కరించుకుని,నగరానికి వివిధ పార్టీలకు చెందిన అగ్ర నేతలు విచ్చేసిన నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యగా 2400 మందిని బైండోవర్ చేసినట్లు, హైదరాబాద్ పోలీస్ కమీషనరేట్లో ఏడు జోన్లలో 1600 మంది రౌడీషీటర్లు ఉన్నారని నగర పోలీస్ కమీషనర్ సందీప్ శాండిల్య తెలిపారు. ప్రతి రోజుఉ రౌడీషీటర్లపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించడం జరిగిందని,48గంటలపాటు పోలీసులు చాలా ఆలర్ట్గా ఉండాలని, ఏన్నికల్లో మొత్తం రెండు లక్షలమేరకు వాహనాలను తనిఖీ చేయడం జరిగిందని ఆయన చెప్పారు. ప్రతి ఒక్కరూ సరైన పత్రాలు క్యారీ చేయాలని, ఏన్నికలు ప్రశాంతంగా జరిగేలా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు,రాజకీయ నాయకులు ఏదైనా సమస్యను సృష్టిస్తే వెంటనే పబ్లిక్ డయల్ 100కు కాల్ చేయాలని, చట్టాన్ని మీ చేతుల్కో తీసుకుని ఏలాంటి సంఘటనలకు పాల్పడవద్దని,అక్రమాలకు పాల్పడుతున్న వారిపై పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. హైదరాబాద్ నగరంలో 666 సున్నిత ప్రాంతాలుగా గుర్తించడం జరిగిందని, హైదరాబాద్ ప్రజలు ఓటింగ్ శాతంను పెంచాలని,370 మొబైల్ యూనిట్లు విధుల్లో ఉన్నాయని,పోలీసు వారు ఏదైనా తప్పుచేస్తే వెంటనే డిపార్టుమెంట్ పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని నగర పోలీస్ కమీషనర్ సందీప్ శాండిల్య హెచ్చరించారు. అసెంబ్లీ ఏన్నికలు ప్రశాంతంగా జరిగేవిధంగా అన్ని పార్టీల అభ్యర్థులు,ఇతరులందరు తమ పోలీసులకు పూర్తిగా సహకరించాలన్నారు.

## నాంపల్లి నియోజకవర్గంలో బైక్ ర్యాలీని నిర్వహించిన బిఆర్ఎస్ నాంపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి ఆనంద్కుమార్గౌడ్



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః అసెంబ్లీ ఏన్నికల ప్రచారం ముగింపును పురస్కరించుకుని మంగళవారం బి.ఆర్.ఎస్. నాంపల్లి నియోజకవర్గం ఏమ్మెల్యే అభ్యర్థి సిహెచ్. ఆనంద్కుమార్గౌడ్ ఆధ్వర్యంలో నాంపల్లి కోర్టు చౌరస్తాలోగల చారిత్రాత్మకమైన శ్రీ ఏడుగుళ్ళ పోచమ్మ దేవాలయంనుంచి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బైక్ ర్యాలీని ఉద్దేశించి ఆనంద్కుమార్గౌడ్ మాట్లాడుతూ నాంపల్లి నియోజకవర్గంలో నెలకున్న సమస్యలు పరిష్కారం కావాలంటే,అందుకు బి.ఆర్.ఎస్. పార్టీ గుర్తు అయిన కారు గుర్తుకు ఓటువేసి తనను గెలిపించాలని ఆయన కోరారు. కాంగ్రెస్,బి.జె.పి. పార్టీలు ప్రజలను మోసం చేసేందుకు తప్పుడు వాగ్దానాలు చేస్తున్నాయని, ఈపార్టీలకు ఓటువేస్తే, ఆ ఓట్లు మురిగిపోతాయని ఆయన చెప్పారు. గురువారం జరిగే ఏన్నికల్లో కారు గుర్తుకే ఓటువేసి తనను గెలిపించాలని ఆయన స్థానిక ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు,కార్యకర్తలు,యూత్ నాయకులు పాల్గొన్నారు.

## కార్వాన్ మజ్లీస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ మైక్ ర్యాలీని నిర్వహించిన కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్మోహియుద్దీన్



సిటీబ్యూరో,మేజర్న్యూస్ఃకార్వాన్ నియోజకవర్గం మజ్లీస్ పార్టీ ఏమ్మెల్యే అభ్యర్థి,ఏమ్మెల్యే కౌసర్మోహియుద్దీన్ మంగళవారం పార్టీ నేతలతో,కార్యకర్తలతో,బస్తీ పెద్దలతో,యువతతోకల్సి ప్రత్యేకంగా గోల్కొండ కోటనుంచి బైక్ ర్యాలీని నిర్వహించారు. అనంతరం ఏమ్మెల్యే కౌసర్మోహియుద్దీన్ మాట్లాడుతూ కార్వాన్ నియోజకవర్గంకు చెందిన ప్రజలు ఏదుర్కొంటున్న సమస్యలను చాలా మేరకు తాను పరిష్కరించానని, కేవలం 10 నుంచి 20శాతంవరకు సమస్యలు పెండింగ్లో ఉండవచ్చని,వాటన్నింటిని ఏన్నికల ఫలితాల అనంతరం బస్తీ సమస్యలను పరిష్కరిస్తానని ఆయన చెప్పారు.

# ప్రజల నమ్మకంపై బీజేపీ గెలుపు

**-బీఆర్ఎస్ నమ్మకం కేసీఆర్ ఇచ్చే డబ్బులు,విస్కీపై -చేవెళ్లకు వచ్చిన సీఎం కేసీఆర్ ఏం హామీఇచ్చావు**

**-గత ఎన్నికల్లో ఇచ్చిన అబద్దాలే మళ్లి రిపీట్ -మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి**



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 28) ః బీజేపీ గెలుపు ప్రజల నమ్మకంపై ఉందని, బీఆర్ఎస్ నమ్మకం కేసీఆర్ ఇచ్చే డబ్బు కట్టాలు, విస్కీ బాటిళ్లపై ఉందని మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. చేవెళ్ల మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.... సీఎం కేసీఆర్, ఆయన కుమారుడు కేటీఆర్ పాలనను ఈ ఎన్నికల్లో బొందపెట్టాలని సూచించారు. ఓడిపోతున్నామని తెలిసి పార్టీ నేతలకు భరోసా కల్పిస్తున్నారని చెప్పారు. చేవెళ్లకు వచ్చిన సీఎం కేసీఆర్ చేవెళ్ల ప్రజలకు ఏం హామీ ఇస్తారో అని ప్రజలు ఆశాతో చూశారని, సీఎం కేసీఆర్ చేవెళ్లకు ఎందుకు వచ్చిండో.... ఆయనకు ఏ క్లారిటీ లేదన్నారు. ఎన్నికల్లో అభ్యర్థులను గెలిపించుకోవడానికే వచ్చినట్లు ఉందన్నారు. 111జీవో తీసివేసి జీవో 69 తీసుకువచ్చామని, నెలరోజుల్లో 111జీవోను పూర్తిస్థాయిలో మాస్టర్‌ప్లాన్ చేస్తామంటూ గొప్పలు చెప్పుతున్నారని మండిపడ్డారు. 2014,2018 ఎన్నికల్లో ఎలాంటి అబద్దాలు చెప్పారో మళ్లి వాటినే రిపిట్ చేశారని గుర్తు చేశారు. హైదరాబాద్ –బీజాపూర్ ప్రధాన రహదారి నిర్మాణం పూర్తి చేస్తామని ప్రభుత్వం చెప్పుతుంటే ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. సిరిసిల్లా, కరీంనగర్, గజ్వేల్ తదితర జాతీయ రహదారులు బాగు చేసుకుని చేవెళ్ల జాతీయ రహదారిని మాత్రం చేయలేరని మండిపడ్డారు. ఉత్తర తెలంగాణకు మాత్రమే కేసీఆర్ సీఎం అనుకుంటున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ బీజేపీపై ఆసత్య ప్రచారాలు చేస్తున్నారని, బీజేపీ ప్రభుత్వం ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేయలేదని ప్రజల్లోకి అసత్య ప్రచారాలను తీసుకెళ్లారన్నారు. అ బూరదను కడుకుని ఇప్పుడిప్పుడే 3వ స్థానం నుంచి మొదటి స్థానంకు వచ్చామన్నారు. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఉన్న 7అసెంబ్లీ స్థానాలకు 4 స్థానాలను బీజేపీ గెలవబోతుందన్నారు. బీజేపీ గ్రామస్థాయికి వెళ్లిందని, బూత్‌స్థాయిలో బీజేపీని తీసుకెళ్లాడం జరిగిందన్నారు. కాంగ్రెస్ 6గ్యారంటిలపై, ఎన్నికల మేనిఫెస్టో అంటేనే అబద్ధాం అని అర్థమవుతుందన్నారు. గ్యారంటి కార్డులు ఇంటింటికి ఇస్తున్నారని, స్టాప్ ఫేపర్, రెవెన్యూ స్టాప్ పేఫర్‌పై సంతాకం పెట్టి ఇవ్వాలన్నారు. చేవెళ్లలో బీజేపీ గెలవబోతుందన్నారు. ఈసమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు పాండురంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి అనంత్‌రెడ్డి, పార్టీ నాయకులు శర్వలింగం, వెంకట్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, ఉమాశంకర్‌రెడ్డి, ఆశోక్, గాజులగూడెం శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్, ప్రవీణ్, నవీన్ తదితరులు ఉన్నారు.

# నేతల వలలో పడబోతున్న ఓటర్లు..

**-మూగబోయిన మైకులు.. -ధన,వస్తు ప్రవాహానికి తెరలేపిన అభ్యర్థులు**

**-ఓటర్లను తమవైపు తిప్పుకునేందుకు ప్రయత్నాలు -మహిళా, కుల సంఘాల వారీగా నజరానాలు**



రాజేంద్రనగర్, మేజర్ న్యూస్ ( నవంబర్ 28):అసెంబ్లీ ఎన్నికల ప్రచారం ముగియడంతో పచ్చ నోట్ల పర్వానికి తెరలేచింది.గెలుపే లక్ష్యంగా పెట్టుకున్న అభ్యర్థులు తమ తమ అనుచర గణంతో చీకటిమాటు వ్యవహారానికి తెరలేపారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ప్రధాన పార్టీల అభ్యర్థుల మధ్య తీవ్ర పోటీ నెలకొని ఉంది.ఇక్కడ గెలుపోటములపై డబ్బులు ప్రభావం చూపించే పరిస్థితులు నెలకొన్నాయి.ఆయా ప్రాంతాల్లో అభ్యర్థులు ఓటుకు భారీ ఎత్తున నజరానాలు ఇచ్చేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది..పోటాపోటీగా సాగిన ప్రచారం..పక్షం రోజుల నుంచి జోరుగా సాగుతున్న ఎన్నికల ప్రచార పర్వానికి మంగళవారం సాయంత్రం 5 గంటలతో తెరపడింది.ఎన్నికల నిర్వహణకు అక్టోబర్ 9 న నోటిఫికేషన్ వెలువడగా, నవంబర్ 10 వరకు నామినేషన్ల ప్రక్రియ పూర్తి కావడంతో రాజేంద్రనగర్ నియోజకవర్గం నుంచి 26 మంది బరిలో మిగిలారు. అభ్యర్థులతోపాటు వారికి మద్దతుగా వచ్చిన పార్టీల నాయకుల ప్రచారంతో హోరెత్తిపోయింది.ఈ నెల 30 న పోలింగ్ ఉన్నందున ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు 24 గంటల ముదే ప్రచారాన్ని నిలిపివేశారు. చివరి రోజు అన్ని పార్టీల నాయకులు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ప్రధాన పార్టీలైన టీఆర్ఎస్ అభ్యర్థి టి.ప్రకాష్ గౌడ్ ,బిజెపి అభ్యర్థి తోకల శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి కస్తూరి నరేందర్ ముదిరాజ్, ఎంఐఎం పార్టీ అభ్యర్థి మందగిరి స్వామి యాదవ్ నువ్వా నేనా అనేరీతిలో ప్రచారం నిర్వహించారు. ★ మూగబోయిన మైకులురాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు తమ మంది మార్బలంతో వాడవాడలా ప్రచారంతో హోరెత్తించారు. టాటాఏసీలు,డీసీఎం వ్యాన్‌లు, బులెరో వాహనాపై మైకులు, డీజే బాక్సులు ఏర్పాటు చేసి పాటలు, నినాదాలు చేశారు. ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకూ ప్రతి వీధిలో ఏదో ఒక పార్టీకి చెందిన మైకుల మోత మోగించారు.అభ్యర్థుల ప్రచారంతో దద్దరిల్లిన రాజేంద్రనగర్ ఒక్కసారిగా మూగబోయింది. ప్రచార వాహనాలు పార్టీల కార్యాలయాలకు చేరుకున్నాయి. ఓటింగ్‌కు ఒక్క రోజు మాత్రమే మిగిలి ఉండడంతో స్థానికేతరులు నియోజకవర్గాన్ని వదిలిపెట్టారు. ఆ నియోజకవర్గానికి చెందిన వారు మాత్రమే ఉండడానికి వీలు ఉంది. దీనితో ఇన్ని రోజులు అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం చేసిన నాయకులు తిరుగు ప్రయాణం అయ్యారు. ప్రచారం ఆగిపోవడం.. స్థానికేతరులు వెళ్లిపోవడంతో రాజేంద్రనగర్ అంతా గప్‌చూప్‌గా మారింది. ★ ప్రశాంత వాతావరణంలో..అన్ని పార్టీల నాయకులు పోటాపోటీగా ప్రచారం నిర్వహించగా శాంతిభద్రతల విషయంలో పోలీసులు అప్రమత్తంగా ఉండి ముందస్తు చర్యలు చేపట్టారు. ప్రధాన పార్టీల అభ్యర్థుల తరఫున ఏర్పాటు చేసిన బహిరంగ సభలకు ముఖ్యనేతలు హాజరయ్యారు. రోడ్ షోలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలన్నీవిజయవంతంగా ముగియడానికి పోలీసులు తమదైన శైలిలో విధులు నిర్వర్తించి విజయం సాధించారు. ★ ప్రలోభాల పర్వం..పోలింగ్‌కు రెండు రోజే సమయం మిగిలి ఉండడంతో ఓటర్లను తమవైపు తిప్పుకునేందుకు అభ్యర్థులు సర్వశక్తులు ఒడ్డుతున్నారు. మందు, నజరానాలు, డబ్బు పంపకాలను ప్రారంభించినట్లు సమాచారం. కుల, మహిళా సంఘాలు, ఇతరత్రా వర్గాల ఓట్ల శాతా న్ని బట్టి పంపిణీకి ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిసింది. స్వయం సహాయక సంఘాల సభ్యుల వారీగా జాబితా తయారు చేసుకుని పంపకాలు చేపట్టినట్లు సమాచారం. సంఘం సభ్యురాలి కుటుంబంలో ఎంత మంది ఓటర్లు ఉన్నారో వివరాలు తీసుకుని ఒక్కో ఓటుకు రూ.500నుంచి రూ.2000 వరకు పంచుతున్నట్లు తెలుస్తోంది.వీటితోపాటు గెలిస్తే కమ్యూనిటీ భవనం నిర్మించడం ఇతరత్రా హామీలు గుప్పిస్తూ...ఇతర వర్గాలకు ప్రస్తుతం నగదుతో విందులు ఏర్పాటు చేసుకునేందుకు ఆఫర్‌లు ఇస్తున్నట్లు సమాచారం..

## ఈవిఎంల పంపిణీ కార్యక్రమానికి చేపట్టాల్సిన ఏర్పాట్లను త్వరగా పూర్తి చేయాలి-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃతెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బుధవారం జరగనున్న ఈ.వి.ఏం.ల పంపిణీ కార్యక్రమంకు చేపట్టవల్సిన అన్ని ఏర్పాట్లను త్వరగా పూర్తి చేయాలని హైదరాబాద్ జిల్లా ఉప ఎన్నికల అధికారి అనుదుప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. మంగళవారం గోషామహల్,నాంపల్లి,కార్వాన్ నియోజకవర్గాలకు చెందిన డి.ఆర్.సి.లను సందర్శించి,అక్కడ జరుగుతున్న ఈ.వి.ఎం.ల పంపిణీ కార్యక్రమం,ఎన్నికల అధికారులు చేయవల్సిన భోజన ఏర్పాట్లను పూర్తిగా తనిఖీ చేశారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా రిటర్నింగ్ అధికారులు,ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడుతూ ఈ.వి.ఏం.ల పంపిణీకిక సంబంధించిన షెడ్స్,కౌంటర్లు ,భోజనం తయారు చేయడానికి,పంపిణీ చేయడానికి కౌంటర్లు ఏక్కువగా ఏర్పాటుచేసి,ఏలాంటి అసౌకర్యం కలుగకుండా చూడాలన్నారు. ఆహారం పరిశుభ్రంగా తయారుచేసి,సమయానికి అందించాలని,ఏలాంటి ఆలస్యం జరుగకుండా చూడాలని,షెడ్స్,కౌంటర్లు ఏర్పాటులో ఏమైనా పనులు మిగిలి ఉంటే త్వరగా పూర్తిచేసి సిద్ధంగా ఉంచాలన్నారు. బుధవారం జరుగున్న ఈ.వి.ఎం.ల పంపిణీ చాలా జాగ్రత్తగా నిర్వహించాలని పోలింగ్ అధికారులను ఏక్కువసేపు వేచి ఉండకుండా ఏక్కువ కౌంటర్లు ఏర్పాటు చేయాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారులు,ఇంజినీరింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



యూసుఫ్గూడ డివిజన్ కమలావురి కాలనీ బూత్‌లో ప్రచారం చేస్తున్న బీజేపీ మాజీ ఓబీసీ మోర్చా అధ్యక్షుడు హరి, జూబ్లీహిల్ల్, మేజర్ న్యూస్

# చింతుల్లలో వివిధ పార్టీల నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరిక

**బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అంకనీ ఈశ్వర్**

యాచారం మేజర్ న్యూస్ ( నవంబర్ 28): మండల పరిధిలో చింతుల్ల గ్రామం నుండి వివిధ పార్టీల నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరినట్లు పార్టీ సీనియర్ నాయకులు అంకనీ ఈశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం యాచారంలో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి సమక్షంలో సిపిఎం నుండి అంకని సురేష్ కాంగ్రెస్ నుండి లక్ష్మి నరసింహ చేరారు. గులాబీ శాల్వా కప్పి ఆహ్వానించారు. మంచి రెడ్డి గెలువు కోసం గులాబీ పార్టీలో చేరామని తెలిపారు. కెసిఆర్ ప్రభుత్వం నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఎదుటి సత్యపాల్ అంకణి రమేష్ .ఎంపీ నరసింహ .అందే అమరేందర్. అందే ఆనంద్ .అంతారం రాజిరెడ్డి .గంధం శ్రీనివాస్ .ఎంపీ జంగయ్య .ఎదుటి రవీందర్. తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు మహాశయులారా మాయమాటలకు మోసపోకండీ

**-బీఆర్ఎస్ యువనాయకలు రాచమల్ల సురేష్**

శంషాబాద్, మేజర్‌న్యూస్ (నవంబర్ 28) : ఎన్నికల వేళ ప్రజలను ఎందరో మాయమాటలు చెప్పి మభ్యపెట్లాలని ఎన్నొ ప్రయత్నాలు చేస్తుంటారు, వాటికి ప్రజలు లొంగకుండ తమ ఓటు హక్కును నిజాయతీగా మోసపోకుండా వినియోగించుకోవాలని... బీఆర్ఎస్ పార్టీ యువనాయకులు రంగారెడ్డి జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షులు రాచమల్ల సురేష్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణకు ముందు తర్వాత అన్న బేరీజు వేసుకుని జరుగిన అభివృద్ధినీ, సంక్షేమాలను, ఎమ్యేలే పనితీరునీ, బేరీజు వేసుకుని మీకు ఈ ప్రభూత్వంలో ఎంతవరకు న్యాయం జరింది ఎంత వరకు పేదలకు లబ్ది జరుగుతోందన్నా తారతమ్యాలను కొలమానంగా తీసుకుని మీ అమూళ్యమైన ఓటుని వినియోగించుకోవాలన్నారు.